




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

గురువారం 25 సెప్టెంబరు 2025

పేజీలు 8




ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సినీ నటుడు రఘుబాబు



## ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టాలి

8 లో

జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు ఆదేశం


# శ్రీ హరిహర క్షేత్రంలో ఘనంగా శ్రీ దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలు

అన్నపూర్ణదేవి అలంకరణతో భక్తులకు దర్శన భాగ్యం కలిగించిన అమ్మవారు

వాసవి అమ్మవారికి ధాన్యాభిషేకం నిర్వహించిన లక్ష్మి పద్మావతి




**చీమకుర్తి, మేజర్‌న్యూస్:** శ్రీ హరిహర క్షేత్రంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు బుధవారం శ్రీ పార్వతీదేవి అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మి పద్మావతి దంపతులు ఆధ్వర్యంలో ఉదయం శ్రీ వాసవి అమ్మవారికి పాంచామృత సుగంధ ద్రవ్యాల అభిషేకాలు నిర్వహించి తదుపరి అమ్మవారికి శ్రీ చక్రార్చన సాయంత్రం ఉభయదాతలచే కుంకుమ అర్చన, నవావరణ పూజ, నగరేశ్వరస్వామి వారికి పంచామృత అభిషేకాలు అర్యవైశ్య **మిగతా 6లో...**




సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అమృతలూరు మండలం, పాంచాళవరం గ్రామానికి చెందిన తొట్టెం పూడి భాను కుమార్ మరియు వేమూరు మండలం,వేమూరు గ్రామానికి చెందిన తుల్లిమిల్లి తిరుపతిరావు అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం లెటర్ అఫ్ క్రెడిట్ చికిత్స కోసం అయినా బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కార్యాల యానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ ఓ సి రూపంలో పాంచాళవరం గ్రామానికి చెందిన తొట్టెంపూడి భాను కుమార్ కు రూ 2,00,000 లు, వేమూరు గ్రామంకు చెందిన తుల్లిమిల్లి తిరుపతి రావు కు రూ 1,75,000లు, మొత్తం రూ 3,75,000 లు మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి రూపం లో మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు ఆనంద బాబు బుధవారం అందించారు.



## ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఆరోగ్యంగా ఉంటే నే గ్రామం కూడా ఆరోగ్యంగా ఉంటుందని,ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని వెల్లటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి పవన్ చైతన్య అన్నారు. బుధవారం ఓలేరు సబ్ సెంటర్లో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ పథకంపై వైద్య సిబ్బంది ఐసిడిఎస్ సిబ్బంది ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి పవన్ చైతన్య ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ మహిళ ఆరోగ్యంలో భాగంగా రక్తహీనత,శిశు సంరక్షణ, పోషకా హారం పరిశుభ్రత,జీవనశైలిపై ప్రత్యేక అవగాహన,మానసిక ఆరోగ్యానికి కౌన్సిలింగ్ ఆత్మవిశ్వాసం పెంపొందించుకునేలాగా చర్యలు తీసుకుంటున్నా మన్నా రు. సూపర్వైజర్ సునీత ఆధ్వర్యంలో పోషక మసోత్సవాలను అంగ న్వాడి కార్యకర్తలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత, ఏఎన్ ఎం ఉష, శ్యామ్ సుందర్, అంగన్వాడి కార్యకర్తలు వాణి, నిలవేణి, రత్నం, హైమా వతి, ఆశా కార్యకర్తలు సుజాత, కాంతామణి,వైద్య సిబ్బంది,గర్భవతులు పాల్గొన్నారు.




## ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు తెలియజేశారు,బుధవారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ పురస్కరించుకొని ఉచిత మెడికల్ క్యాంపు ఆయన ప్రారంభించారు. సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జరీనా పర్వీన్ అధ్యక్షతన జరిగిన మెడికల్ క్యాంప్ లో ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య సేవలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని వివరించారు.డాక్టర్ జరీనా పర్వీన్ మాట్లాడుతూ మహిళల్లో వచ్చే దీర్ఘకాలిక వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మంద జనార్ధన్, వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు గొట్టిపాటి నరహరి ప్రసాద్,వేల్పుల రవి ప్రసాద్,బిజెపి మండల శాఖ అధ్యక్షులు వెలివెల సాంబశివరావు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఏఎన్ఎంలు ఆషాలు,అంగన్వాడి సూపర్వైజర్ అమృతవాణి, అంగన్వాడి కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ప్రకాశం జిల్లా కన్వీనర్ గుడిసె మహబూబ్ బాషా అధ్యక్షతన నేడు గిద్దలూరులోని కార్యాలయంలో జిల్లా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుమల్ల రహీమ్ ముఖ్య అతిధిగా హాజరు కావడం జరిగింది. ఈ సమావేశానికి ప్రకాశం జిల్లాలోని ఐదు మండలాల నుండీ ఐక్య వేదిక సభ్యులు హాజరు కావడం జరిగిందని ప్రకాశం జిల్లా కన్వీనర్ మహబూబ్ బాష తెలిపారు.ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుమల్ల రహీమ్ మాట్లాడుతూ మా ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక రాష్ట్రములోని ప్రజలను భారత రాజ్యాంగం పైన,73, 74వ రాజ్యాంగ సవరణలు ఆధారంగా గ్రామ సభలు,, వార్డు సభలు సక్రమంగా నిర్వహణ పైన,, సమాచార హక్కు చట్టం పైన, ఎన్నికల సంస్కరణలు పైన, అధికార వికేంద్రిక రణ అనే అంశాల పైన ప్రజలను అవగాహన పరుస్తూ, ఉచిత శిక్షణ ఇస్తూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కార్యక్రమాలు రాజకీయ పార్టీలకు, కుల మతాలకు అతీతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు చట్టలపై అవగాహన పరులై చైతన్య వంతులు అయినప్పుడే మెరుగైన, ఉత్తమ సమాజము నిర్మించుకోగలమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుమల్ల రహీమ్, ఐక్య వేదిక ప్రకాశం జిల్లా కన్వీనర్ గుడిసె మహబూబ్ బాషా, ఈ.బాలకాశి రెడ్డి, షైక్ ఫాజిల్, మస్తాన్ వలి, చందబాషా, సయ్యద్ పీరా ఖాన్, దాదా పీరా, వి.పాండు, ఏలీయా, అనౌజీ రావు, మల్లికార్జున్, రంగ స్వామి అహమ్మద్, మదార్ బాషా, మహబూబ్ ఖాన్, ఖాదర్ బాషా, అలీం, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతం: సూపర్వైజర్ శకుంతల



చుండూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: తల్లిపాలు పిల్లలకు అమృతంతో సమానమని చుండూరు సెక్టార్ సూపర్వైజర్ శకుంతల అన్నారు.బుధవారం వలివేరు అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవాలలో భాగంగా తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి సూపర్వైజర్ శకుంతల అవగాహన సదస్సు నిర్వహించారన్నారు. సమావేశంలో శకుంతల మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలను పట్టించాలన్నారు.తల్లిపాలు పిల్లలకు మొదటి టీకాగా పనిచేస్తుందన్నారు. తల్లిపాలు పిల్లలకు మొదటి వ్యాధి నిరోధక శక్తిగా కూడా పనిచేస్తుందన్నారు.తల్లిపాలలో ఘనమైన విటమిన్లు ప్రోటీన్లు ఉండటంతో పిల్లలకు బలంగా ఉంటా రన్నారు. ఆరవ నెల దాటిన తర్వాత పిల్లలకు అనుబంధ పోషకాహారం అందించాలన్నారు. కార్యక్రమం లో అంగన్వాడి కార్యకర్తలు అంక మ్మ,సుజాత, రత్నకుమారి, సత్యవతి,ధన కుమా రి,హెల్పర్ ఆమని,ఏఎన్ఎం హరిత,ఆశా కార్య కర్తలు శ్రీలక్ష్మి,దేవి కుమారి, తల్లులు పాల్గొన్నారు.

## తల్లులు పిల్లల సంరక్షణపై దృష్టిని కేంద్రీకరించాలి



అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల్య ఆహారం చాలా ముఖ్యమని పిల్లలు ఆహారంలో ప్రోటీన్లు కార్బోహైడ్రేట్లు విటమిన్లు మినరల్స్ ఫైబర్ తగిన మోతాదులో పిల్లలకు అందించాలని అమృతలూరు సెక్టార్ సూపర్వైజర్ నాంచారమ్మన్నారు.బుధవారం పాంచాల వరం అంగ న్వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్స వలను అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహించారు.ఈ సమావేశంలో నాంచారమ్మ మాట్లాడుతూ పిల్లలకు ఆరు నెలల నిండిన తరువాత అనుబంధ పోషకాహారాన్ని అందించాలన్నారు. పిల్లలకు తల్లిపాలు అమృ తంతో సమానం అన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి వెంక టలక్ష్మి అంగన్వాడి కార్యకర్తలు లలిత కుమారి సరళ కుమారి ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **మోపర్రు సెక్టార్ పరిధిలో...** మోపర్రు సెక్టార్ పరిధిలోని తురుమెళ్ళ అంగనవాడి కేంద్రంలో పోషక మాసోత్సవాలు సూపర్వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్య కర్తలు నిర్వహించారు. ఈ సమావేశంలో విజ యలక్ష్మి మాట్లాడుతూ పిల్లలకు మొదటి ఆరు నెలలు తల్లిపాలను అందించాలన్నారు. కార్య క్రమంలో సర్పంచ్ ఇందిరా దేవి, కార్యదర్శి కుమార్,వైద్యాధికారి షరీఫ్ ఎస్తేరు రాణి, ఆయుర్వేద డాక్టర్ నాగ దుర్గ, నాగరాజ కుమారి,ఏఎన్ఎం సుజాత, అంగన్వాడి కార్యకర్తలు లక్ష్మి, తిరుపతమ్మ, శోభారాణి, గర్భవతులు పాల్గొన్నారు.

## పెరవలి పిఎసిఎస్ ద్వారా ఎరువులు పంపిణీ



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం ద్వారా రైతులకు కావలసిన ఎరువులు అందు బాటులోనీకి తీసుకురావడం జరిగిందని పెరవలి వ్యవసాయ ప్రాథమిక సాకార పరపతి సంఘం అధ్యక్షులు ఉక్కుర్తి నాగేశ్వరరావు (నాగయ్య) తెలియజేశారు. బుధవారం సొసైటీ ద్వారా రైతులకు ఎరువులు అందించే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉక్కుర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా పెరవలి వ్యవసాయ ప్రాథమిక సహకార పరపతి సంఘం ద్వారా రైతులకు అందించే వివిధ సేవలు నిలిచిపోయాయన్నారు. రైతులు ఇక నుంచి ఎరువుల కొరకు ఇబ్బంది పడనవసరం లేదని వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం ద్వారా అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రేమ్ సాగర్,టిడిపి నాయకులు బండారు సూరిబాబు, పలువురు రైతులు పాల్గొన్నారు.


## మండలంలో 28,305 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలో 28,305 మెట్రిక్ టన్నుల యూరియా ఎరువుల నిల్వలు ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి డి.యుగంధర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేటు డీలర్ల వద్ద, ప్రాథమిక సహకార సంఘాల వద్ద, రైతు సేవా కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న యూరియా నిల్వలు సమాచారం వివరాలు ఇవ్వబడుతుందని తెలి పారు. దీనివలన రైతులకు ఏఏ కేంద్రాల వద్ద యూరియా ఎరువులు అందుబాటులో ఉంటుం దని విషయాలు తెలుస్తాయని తెలిపారు. యూరియా తీసుకోవలసినదిగా యుగంధర్ రెడ్డి తెలిపారు.



## కొల్లూరు మండలంలో పర్యటించిన కలెక్టర్

కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండలంలో బాపట్ల జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్ బుధవారం పర్యటించారు. కొల్లూరు లో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలైన నాలుగు ప్రైవేటు పాఠశాలలు రెండు ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు అనంతరం చిలుమూరు లంక, ఈపూర్ లంక తదితర గ్రామాలను సందర్శించి మాట్లాడుతూ వరద ఇంకా పెరుగుతుంది కనుక లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒక రేషన్ షాపును కూడా తనిఖీ చేశారు. అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ పర్యటనలో రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర బీసీ సంక్షేమ యువజన సంఘం ఉపాధ్యక్షుడిగా శివకుమార్

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామానికి చెందిన పులిమి డోలా శివకుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం నియామక పత్రాలు అందజేసారు.భట్టిప్రోలు మండలం మండల యువజన విభాగం అధ్యక్షుడిగా జగ్గారపు పాపారావు నియామకం జరిగినది. రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్రావు చేతుల మీదుగా నియామక పత్రాలు అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు పారేపల్లి మహేష్, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.ఐలవరం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దీపాలశివప్రసాద్,ఎం నాగరాజు, హనుమంతరావు, పడవల గంగాధరరావు, వామనపల్లి కోటేశ్వర రావు,గోపాల్‌లు డోలా శివకు మార్ ను అభినందించారు.




## 'పొలం పిలుస్తుంది'

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని దేవినూతల, కావూరువారిపాలెం గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.నిర్మలాదేవి హాజరై రైతు లకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో ఆత్మ బిటియం జ్యోతి, ఎఇఓ రామారావు పాల్గొన్నారు.

# ఎస్పీ బాలు వర్ధంతి సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఎస్పీ బాలు కళాసేవ నేషనల్ ఆర్ట్స్ అకాడమీ చీమకుర్తి ఆధ్వర్యంలో స్వర్గీయ గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం 5వ వర్ధంతి సందర్భంగా అభయ కళారాధన సాంస్కృతిక సేవ కళా సంస్థల అధినేత డాక్టర్. మద్దాళి మాధవరావు గానగంధర్వుని వర్ధంతి సందర్భంగా వృద్ధులకు, వృద్ధ మహిళలకు దుప్పట్లు మరియు పండ్లను స్థానిక విద్యానికేతన్ హై స్కూల్ ప్రాంగణము నందు పంపిణీ చేశారు. చీమకుర్తి పట్టణానికి చెందిన డాక్టర్ మద్దాళి మాధవరావు శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ మరియు శ్రీ అభయ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులుగా గత 30 సంవత్సరాలుగా ఈ సంస్థను నడిపిస్తూ దాదాపుగా 6వేల సేవా కార్యక్రమాలు చేయడంలో చీమకుర్తి పట్టణంలో డాక్టర్ మద్దాళి మాధవరావు చేసిన సేవలను కొనియాడారు. డాక్టర్ మద్దాళి మాధవరావు ఎస్పీ బాలసుబ్రమణ్యం గానం చేసిన పాటలను పాడి అందరినీ అలరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మద్దాళి మాధవరావుని ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యానికేతన్ ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాసరావు,చిరంజీవి ఆలూరి, చంద్ర శేఖర్, అనిత, అభయాంజనేయ స్వామి ఆలయ అర్చకులు శ్రీధర శర్మ, గీతా గార్లు, పాల్గొన్నారు.




## ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఎన్.ఎస్.ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ జి.లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లా డుతూ కళాశాలలో నిర్వహించే ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేస్తున్నందుకు వాలంటీర్లను అభినందించారు. జాతీయ సేవా పథకం కార్యక్రమాల్లో పాల్గొనటం వల్ల నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, సమాజం పట్ల అవగాహన పెరుగుతుందని తెలిపారు. సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. ఎన్.ఎస్.ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ వై సుధాకర బాబు మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ ఆవిర్భావం ప్రాముఖ్యతను వివరించారు. వాలంటీర్లు దేశభక్తి, సేవా తత్పరత, పర్యావరణ పరిరక్షణ, సామాజిక స్పృహ కలిగి ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా అధ్యాపక బృందం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకేతర సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవిగా పూజలు అందుకున్న పార్వతి అమ్మవారు





పంగులూరు, మేజర్ న్యూస్: పంగులూరు శ్రీ పార్వతి సమేత భీమ లింగే శ్వరస్వామి వారి దేవాల యంలో శరన్నవరాత్రి వేడు కలు ఘనంగా నిర్వహి స్తున్నారు మూడవరోజు అన్న పూర్ణాదేవిగా పార్వతి అమ్మ వారిని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.దేవస్థానం అర్చకులు చందలూరి సునీల్ శర్మ భీమలింగేశ్వర స్వామి వారికి పలు రకాల ద్రవ్యాలతో అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చన పలు పూజలు నిర్వ హించారు. స్వామివారిని అమ్మవారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. నవరాత్రి ఉత్సవాలను ఆలయ చైర్మన్ జాగర్లమూడి బుచ్చయ్య, ఈవో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. వందలాది మంది భక్తులు స్వామివారిని అమ్మవారిని దర్శించి భక్తితో పూజలు నిర్వహిస్తున్నారు.

## చీమకుర్తి బివిఎస్ఆర్ కాలేజీలో ప్రాంగణ ఎంపికలు




చీమకుర్తి, మేజర్ న్యూస్: చీమకుర్తి బి వి ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో బుధవారం బెంగళూరుకు చెందిన Q స్పైడర్ ట్రైనింగ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలోప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. మొత్తం మూడు రౌండ్లుగా నిర్వహించి మొత్తం 20 మంది విద్యార్థులు ఎంపిక చేయబడ్డారు. ఎంపికైన విద్యార్థులని ఆ కంపెనీ హెచ్ఆర్ తేజస్విని మరియు ఐశ్వర్య గార్ల చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. వీరిని డిసెంబర్ 22వ తేదీ బెంగళూరులోని క్యూ స్పైడర్ ట్రైనింగ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్లో రిపోర్ట్ చేయాలని తెలిపారు. కాలేజ్ యాజమాన్యం డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, బూచేపల్లి వెంకాయమ్మ మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ ఏవి ప్రతాప్ కుమార్, సి ఏ ఓ కే కోటిరెడ్డి, హెచ్ ఓ డి సి అల్ ఫ్యాకల్టీ సెంటర్స్ సెలెక్ట్ అయిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## నానో యూరియా ద్వారా అధిక దిగుబడులు




పంగులూరు, మేజర్‌న్యూస్: నానో యూరియాను ఉపయోగించడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని ఏవో సుబ్బారెడ్డి అన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా నూజెళ్లపల్లి, చందలూరు గ్రామాల్లో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి గాను బర్లీ పొగాకు పంటసాగు నిషేధించడమైనదని కావున రైతు సోదరులు ఎవరు బర్లీ పొగాకు పంటకు బదులు అపరాలు, జొన్న, మొక్కజొన్న పంటలు సాగు చేయవలసిందిగా సూచించారు. ఈ సమా వేశంలో నాయకులు మురకొండ సుబ్బారావు, గొట్టిపాటి కాజాస్వామి, పెంట్యాల వేణుబాబు, వ్యవసాయ సహాయకులు అశోక్, రైతులకు పాల్గొన్నారు.

## కరేడులో అన్న సంతర్పణ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు గ్రామంలో సేవ్ వినాయక విగ్రహం దగ్గర రామచంద్ర యాదవ్ ఆర్థిక సహాయంతో అన్నసంతర్పణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామచంద్ర యాదవ్ రావలసి ఉండగా తమ సొంత గ్రామంలో నవరాత్రులు జరు గుతున్నందున రాలేక పోయారని లేకపోతే భారీగా ప్రజలు పాల్గొని రామచంద్ర యాదవ్ మీద ఉన్న అభిమానాన్ని చాటుకొనేవారిన తెలిపారు. ఈ కార్యక్రమంలో మిరియం శ్రీనివాసులు, కలిగి శివారెడ్డి సవరం చిన్న వెంకటరావు, వంక రాజశేఖర్‌రెడ్డి, రేగలగడ్డ వెంకటసుబ్బయ్య, పి.శ్రీనివాసులు, నల్లపరెడ్డి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ హత్య కేసుల్లో ఉద్యోగాలు ఇవ్వాలి

### జిల్లా కలెక్టరుకు దళిత నేత నీలం విజ్ఞప్తి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎస్సీ ఎస్టీ హత్య కేసుల్లో కలెక్టరేట్‌కు రిపోర్టులు పంపకుండా మార్కాపురం సబ్‌కలెక్టర్, గిద్దలూరు నాగులప్పలపాడు తహశీల్దార్లు బాధితుల్ని వేధిస్తున్నారని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు జిల్లా కలెక్టర్ రాజాబాబుకు ఫిర్యాదు చేశారు. బుధవారం నాగేంద్ర కలెక్టర్ రాజాబాబును ఆయన ఛాంబర్‌లో కలిశారు. ఈ సందర్భంగా కలెక్టరుతో మాట్లాడుతూ 90 రోజుల్లో రిలీఫ్ ఇవ్వాల్సి ఉండగా, సంవత్సరాల తరబడి బాధితులకు ప్రభుత్వ సహాయం అందటం లేదన్నారు. మొలతోటి వెంకటరావు హత్య కేసులో భార్య మాధవికి పెన్షన్, కుమారుడికి ఉద్యోగం ఇచ్చేందుకు సంవత్సరం దాటినా, నాగులుప్పలపాడు తాసిల్దార్ కలెక్టరేట్కు ఫైలు పంపలేదన్నారు. పిజిఆర్ఎస్ అర్జీలకు సైతం తహశీల్దార్లు స్పందించ లేదన్నారు. స్పందించిన కలెక్టర్ రాజాబాబు ఈ మూడు కేసుల్లో వెంటనే రిపోర్టులు తెప్పించి, ఫైళ్ళు సర్క్యులేట్ చేయిస్తానని చెప్పారు. త్వరలో పెండింగ్ కేసుల గురించి సమీక్ష చేస్తానన్నారు. కలెక్టరును కలసిన వారిలో బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పొటికలపూడి జయరాం, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, కాకుమాను రవి తదితరులు ఉన్నారు.

## పట్టణ టీడీపి కార్యదర్శి వరికుంట వెంకటేశ్వర్లు మృతి

పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి,గాండ్ల సంక్షేమ సంఘం నాయకులు వరికుంట వెంకటేశ్వర్లు(58) బుధవారం బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించారు. పది రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ కు గురి కావటం తో ఒంగోలు సంఘమిత్ర లో, అనంతరం రిమ్స్ ఆసుపత్రులలో చికిత్స పొందుతూ ఆరోగ్య పరిస్థితి నిలకడ లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఇంటికి తీసుక వచ్చారు. ఇంటికి చేరుతున్న గంటలోపు పొదిలి పట్టణంలోని స్వగృహంలో బుధవారం మరణించారు. ఈయన కు భార్య కూతురు కలిగి ఉన్నారు. వెంకటేశ్వర్లు మృతి పట్ల తెలుగుదేశం పార్టీకి, గాండ్ల సంక్షేమ సంఘానికి తీరని లోటని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు గాండ్ల సంక్షేమ సంఘం నాయకులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు,దాసరి గురుస్వామి, వెంకటేశ్వర్లు అన్నారు.పలువురు గాండ్ల సంక్షేమ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు పార్థివ దేహానికి నివాళులర్పించి తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.



## చెంచు రామానాయుడు ఎంపీ మాగుంట, దామచర్లలు ఘన నివాళి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చింతలపాలెం గ్రామానికి చెందిన మాజీ కొండేపి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బెల్లం సత్యనారాయణ అతని సోదరుడు బెల్లం చెంచు రామానాయుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అయితే బుధవారం స్వగ్రామమైన చింతలపాలెం గ్రామంలో దశాదిశా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంకు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్‌రెడ్డి, కొండేపి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు, కొండేపి నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకుడు, జరుగుమల్లి మండల మాజీ జడ్పిటిసి దామచర్ల పూర్ణచంద్రరావు బెల్లం చెంచు రామానాయుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. బెల్లం కుటుంబంలో ఇటువంటి సంఘటన జరగటం బాధాకరమైన విషయం అన్నారు. ఈ కుటుంబానికి ఎప్పుడు ఎల్లప్పుడూ మాగుంట సహకారం ఉంటుందని భరోసా కల్పించారు. వీరితోపాటు జిల్లా విద్యుత్ శాఖ అధికారి కట్ట వెంకటేశ్వర్లు, మండల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు, జరుగుమల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డి.శంకర్ రెడ్డి బెల్లం చెంచు రామానాయుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## మహిళల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మహిళల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేసినట్లు డాక్టర్ బి.మధు శంకర్ తెలిపారు. స్వస్త్ నారీస్వశక్త్ పరివార్ అభి యాన్ కార్యక్రమం కింద కొనసాగుతున్న వైద్య శిబిరాలు మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్యాధికారుల పర్యవేక్షణలో జమ్మలమడక సచివాల యంలోని మక్కినవారిపాలెం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. 105మంది రోగులకు బిపి, షుగర్, వివిధ రకాలైన వ్యాధులకు చికిత్సలు అందించామని డాక్టర్ బి.మధు శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీజంపాని శ్రీనివాసరావు మాజీ సర్పంచి సిహెచ్ బ్రహ్మయ్య పార్టీ అధ్యక్షులు ఎన్ సురేష్ స్కూలు అభివృద్ధి అధ్యక్షులు బ్రహ్మయ్య, ఎస్.రాజశేఖర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మారేళ్ళ పిహెచ్సి వైద్యాధికారి సిహెచ్ ప్రవీణ్ కుమార్ సిహెచ్ఓ డి.వెంకట్రావు, సచివాలయ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు కే.కిరణ్, దీప్తి, రత్నకుమారి, రాజేశ్వరి, ఏఎన్ఎం వి.సుమతి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కెపి రాజు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## లలితాదేవి అలంకరణలో అమ్మ

దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక ఆనంద ఆశ్రమంలో కొలువై ఉన్న ఈశ్వరి దేవి అమ్మవారు దసరా శరన్నవరాత్రులు సందర్భంగా మూడవ రోజు బుధవారం లలితా దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మకర్త భైరవానంద స్వామి ఆధ్వర్యంలో పూజారి మణిబాబు శర్మ అమ్మ వారికి పంచామృతాభిషేకాలు శ్రీలలితా అష్టోత్తర శతనామావళి, శ్రీచక్ర అర్చన కుంకుమార్చన, ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. చుట్టుపక్క గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. దొనకొండలోని గుట్టమీద పల్లి గ్రామానికి చెందిన అంకాల బంగారయ్య, నాగమ్మ దంపతులు అమ్మవారికి 11 చీరలు సమర్పించారు. వచ్చిన భక్తులకు పెద్దన్నపాలెం గ్రామవాస్తవ్యులు సానికొమ్ము వెంకట ఆంజనేయ రెడ్డి అల్పాహారం ఏర్పాటు చేశారు.

## అశ్వరూఢ మహాదేవిగా పార్వతీదేవి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: అశ్వరూఢ మహాదేవి అలంకారంతో శ్రీ పార్వతీదేవి దర్శనమిచ్చారు. బుధవారం మండలంలోని చందోలు గ్రామంలో గల లింగోద్భవ స్వామి దేవస్థానంలో శ్రీ పార్వతీదేవి అమ్మ వారికి దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు అశ్వరూఢ మహాదేవిగా అలంకరించి ఆలయ అర్చకులు దండిభట్ల వెంకటసుబ్బ య్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మ వారి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## అన్నపూర్ణా దేవిగా వల్లూరమ్మ



టంగుటూరు, మేజర్ న్యూస్: మండలంలోని వల్లూరు గ్రామం నందు వెలసిన శ్రీ వల్లూరమ్మ అమ్మవారి దేవస్థానం నందు శ్రీ వల్లూరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు కుంకుమార్చనలు అమ్మ వారికి పూలతో ప్రత్యేక అలంకరణలు చేయటం జరిగినది. దేవి శరన్నవరాత్రులలో భాగంగా శ్రీ వల్లూరమ్మ అమ్మవారు మూడవ రోజు శ్రీ అన్నపూర్ణా దేవి అలంకారంలో దర్శనం ఇవ్వడం జరిగినది. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## కాత్యాయనిగా చందోలు బగలాముఖి అమ్మవారి దర్శనం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: చందోలు గ్రామంలో గల శ్రీ బగలాముఖి అమ్మవారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవ కార్యక్రమంలో 3వ రోజు అమ్మవారికి కాత్యాయనిగా అలంకరణ జరిపించారు. కాత్యాయనే మహాదేవికి ఆరాధించి నట్లయితే వివాహ దోషాలు తొలగి సత్వర వివాహ ప్రాప్తి కలుగుతుందని అనేకమంది చెప్పిన మీదట బుధవారం వివాహంగాని కన్యలు, పురుషులు అమ్మవారిని దర్శించి శీఘ్ర వివాహ ప్రాప్తి అనుగ్రహించమని అమ్మవారిని ప్రార్థించారు వచ్చిన భక్తులకు దేవస్థానం తరపున తీర్థ ప్రసాదాలు వినియోగం చేశారు. కాత్యాయని, చండీ, హోమ కార్యక్రమాలు జరిపించామని ప్రదోషకా లంలో ధూప సేవ నిర్వహించామని ఆలయ కార్యనిర్వాహ ధికారి జి.నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలియపరిచారు.

# కృష్ణానది వరదల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ వి.వినోద్ కుమార్

సూర్య ప్రతినిధి బాపట్ల



కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ మత్స్యశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణానదిలో నీటి ప్రవాహ ఉధృతి ఎక్కువగా ఉందని ఆయన తెలిపారు. ప్రస్తుతం మొదటి ప్రమాద హెచ్చరిక అమలులో ఉందని ఆయన తెలిపారు. రాబోయే రెండు రోజుల్లో రెండవ ప్రమాద హెచ్చరిక రాబోయే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో లంక గ్రామాలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించుటకు, అదేవిధంగా ఇల్లు వదిలిపెట్టి రానటువంటి ప్రజలకు ఆహార పదార్థాలు అందజేయుటకు, వైద్య సేవల కొరకు పడవలను సిద్ధంగా ఉంచాలన్నారు. వరద ముంపుకు గురయ్యే లంక గ్రామాలకు కొల్లూరు లాక్‌ల వద్ద నుండి 8 గ్రామాలు, దోనేపూడి చెప్తా నుండి 3 గ్రామాలు, వెల్లటూరు నుండి 7 గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, గ్రామాల్లోనే ఉండే వారికి భోజన సదుపాయాలు, వైద్య సేవలు కొరకు మొత్తం 73 బోట్లను అందుబాటులో ఉంచాలని ఆయన మత్స్య శాఖ అధికారులకు సూచించారు. అదేవిధంగా వరదలలో ఎటువంటి ప్రాణ నష్టం, పశు నష్టం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జేడీ శ్రీనివాస్ నాయక్, ఉపసంచాలకు గాలిదేవుడు, నిజాంపట్నం ఏడి సైదా, రేపల్లె ఎఫ్డిఓ షేక్ కౌసర్, వీక్షణ సమావేశం ద్వారా రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి, సొసైటీల ప్రెసిడెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# దొరువు ఆధునీకరణకు నిధులు మంజూరు చేయాలి




కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని దొరువు ఆధునీకరణ, అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కోరారు. అసెంబ్లీలో బుధవారం కనిగిరి దొరువు సమస్యను ప్రస్తావించారు. గ్రీనరీ, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఎనర్జీ ద్వారా గతంలో టెండర్ పిలిచారు. ఈ టెండర్‌ను సాయి ఏజెన్సీ అనే సంస్థకు అప్పగించినప్పటికీ, ఒక్క పని కూడా జరగలేదు. దొరువు పరిస్థితికి సంబంధించిన ఫోటోలు సంబంధిత లెటర్ మునిసిపల్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణకు సమర్పించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కనిగిరి ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని, దొరువు మరమ్మత్తులకు తిరిగి నిధులు మంజూరు చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# శ్రీ కౌమారి దేవిగా వాసవి అమ్మవారు




భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: దసరా ఉత్సవాలను పురస్కరించుకుని మండల పరిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు బుధవారం నాటికి మూడవ రోజుకు చేరాయి. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి అమ్మవారు శ్రీ కౌమారి దేవిగా,శ్రీ పార్వతి అమ్మవారు శ్రీ కాత్యాయనిదేవి గా భక్తులకు దర్శనం కల్పించారు.అమ్మవారి పూజలో తోనుగుంట్ల నాగభూషణం బేబీ రాణి, చెరువు శ్రీనివాస్ మాధురి దేవి, ఆత్మూరి సతీష్ విజయలక్ష్మి,తమ్మన సుమన లక్ష్మి తులసి, తూనుగుంట్ల వెంకట సుబ్బారావు సునీత దంపతులతో పాటు మరో ఏడుగురు దంపతులు అమ్మవారికి పూజలు నిర్వహించారు.లక్కీ డిప్ ప్రైజ్ ను మద్దుల రాంప్రకాష్ స్పాన్సర్ చేశారు.బతుకమ్మ పూజలను మాటూరి వెంకట నాగ స్వరూప రాణి, మాటూరు గృహలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు.రాత్రి 7 గంటలకుబూరెలె అరుణకు మరి,కొత్త నాగ వెంకట రవి తేజల ఆధ్వర్యంలో తిరు మల తిరుపతి దేవస్థానము దాన సాహిత్య ప్రాజెక్ట్ బాలగోపాల భజన మండలి భట్టిప్రోలు వారిచే కోలాట ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమాలను దేవస్థానం అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా,కార్యదర్శి ఆలపాటి ఉపేంద్ర,కోశాధికారి మాజేటి వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు,మహిళా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

# అన్నపూర్ణాదేవి అలంకరణలో కామాక్షి అమ్మ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలోని అతిపురాతన మహిమాన్విత శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం నందు విజయదశమి పండుగ సందర్భంగా జరుగుతున్న దసరా ఉత్సవాలలో మూడవరోజు బుధవారం కామాక్షి అమ్మవారిని అన్నపూర్ణాదేవి అలంకరణ చేసి పూజలను దేవస్థానం అర్చకులు కొల్లిపర శ్రీకృష్ణశర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం శ్రీకామాక్షి అమ్మవారికి చంద్రమౌళీశ్వరస్వామికి పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉభయదాతలచే దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం అన్నపూర్ణాదేవి అలంకరణలో ఉన్న అమ్మవారికి పూజలుచేసి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని భజనలు భక్తిపాటలతో పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నూతన ఎంపీడీవోగా బాల చెన్నయ్య బాధ్యతలు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఏ.బాల చెన్నయ్య బుధవారం బాధ్యత స్వీకరించారు. ప్రస్తుతము ఇప్పటివరకు ఎంపీడీవోగా కొనసాగిన శ్రీనివాసులు బదిలీపై ఉదయగిరి వెళ్లడం జరిగింది.

## పెద్దమ్మతల్లికి అన్నపూర్ణాదేవి అలంకరణ



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: విజయదశమి పండుగ సందర్భంగా సిఎస్ పురంలోని వి.ఆర్. నగర్ నందు వెలసిన శ్రీరాచూరి పెద్దమ్మతల్లి దేవస్థానం నందు మూడవరోజు మంగళవారం అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరణ చేసి అర్చకులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం పెద్దమ్మతల్లి మూల విరాట్టుకు పంచామృత అభిషేకం నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అన్నపూర్ణాదేవి అలంకరణ చేసి కుంకుమార్చన విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పెద్దమ్మతల్లిని దర్శించుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా పెద్దమ్మతల్లి దేవస్థానం నందు ప్రతిరోజూ అమ్మవారిని విశేష అలంకరణ చేసి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు భక్తులు పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు.

## అన్నపూర్ణదేవిగా పోలేరమ్మ తల్లి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వెలిసి ఉన్న పోలేరమ్మ తల్లి దేవి శరన్నవ రాత్రులలో మూడవరోజు సందర్భంగా పోలేరమ్మ తల్లిని అన్నపూర్ణ దేవి దివ్యదర్శనంలో అలంకరించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వై.బైరాగి చౌదరి తెలిపారు. అమ్మవారి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో చేరుకున్నారు.

## ఎంపీ మాగుంటిన కలిసిన సినీ నటుడు రఘుబాబు



దర్శి, మేజర్‌న్యూస్: ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డిని సినీ నటులు ఎర్ర రఘుబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలులోని ఎంపీ నివాసంలో మాగుంటను రఘుబాబు కలిసి పలు విషయాలపై ముచ్చటించారు. అనంతరం దర్శి టీడీపీ నాయకులు బిజ్జం సుబ్బారెడ్డి, అంబటి చిన్న వెంకటేశ్వర్ రెడ్డి, గుర్రం బాలకృష్ణాలతో ఆయన మాట్లాడారు.



## సిపిఐ జెండా ఆవిష్కరణ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: సిపిఐ జాతీయ మహాసభలను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా అన్ని సిపిఐ కార్యాలయాల శాఖల వద్ద పార్టీ జెండాలు ఆవిష్కరించాలన్న పార్టీ జాతీయ సమితి పిలుపు మేరకు మంగళవారం కనిగిరి నియోజకవర్గంలోని హనుమంతుని పాడు మండల ముప్పాళ్ల పాడు శాఖలో సిపిఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చండీగఢ్ నగరంలో ఈ నెల 21 నుంచి 25వ తేదీ వరకు జరుగుతున్న సిపిఐ జాతీయ మహాసభల నేపథ్యంలో ముప్పాళ్ల పాడు శాఖ కార్యదర్శి రాచటి రామయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజ్యం, సిద్దయ్య, వెంకటయ్య, బ్రహ్మయ్య, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా స్థూల ఉత్పత్తి పెంచాలి: కలెక్టర్



సూర్య ప్రతినిధి బాపట్ల

స్వర్ణాంధ్ర సాధన లక్ష్యాలలో భాగంగా జిల్లా స్థూల ఉత్పత్తి పెంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. స్వర్ణాంధ్ర పి4కి పర్ఫామెన్స్ ఇండికేటర్స్ పై ప్రణాళిక శాఖ అధికారులతో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. జిల్లా స్థూల ఉత్పత్తిలో వ్యవసాయ రంగం, ఆక్వారంగాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని కలెక్టర్ చెప్పారు. తలసరి ఆదాయం అన్ని జిల్లాలతో పోలిస్తూ బాపట్ల జిల్లా 15వ స్థానంలో ఉండగా మూడో స్థానానికి చేరేలా అధికారులతో కృషి చేయాలన్నారు. స్థూల ఉత్పత్తి పెరగడం ద్వారానే బాపట్ల జిల్లా అభివృద్ధి బాటలో పురోగతి సాధిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేలా అధికారులు కష్టపడి చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ప్రభుత్వ ఉద్దేశాలకు అనుగుణంగా 15% వృద్ధిరేటు సాధించాలన్నారు. బాపట్ల జిల్లా విజన్ ప్లాన్ పక్కాగా ఉండాలని చెప్పారు. స్వర్ణాంధ్రలో నిర్దేశించిన ఐదు అంశాలలో వృద్ధి సాధనకు చక్కని ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. జిల్లా స్థూల ఉత్పత్తిలో వ్యవసాయ, ఆక్వారంగాలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయన్నారు. పాడి పరిశ్రమ, పారిశ్రామిక, నిర్మాణ రంగాలలో ఉత్పత్తి రంగం సింహభాగం పోషిస్తుందన్నారు. సేవల రంగాలలో రియల్ ఎస్టేట్ అదే స్థాయిలో ముందుకు వెళుతుందన్నారు. స్థూలంగా జి డి పి లో వ్యవసాయం అనుబంధ రంగాలు 58% వృద్ధిరేటు సాధించగా, పారిశ్రామిక రంగం 13శాతం, మిగిలినవి సేవా రంగాల పరిధిలో అభివృద్ధి వైపు నడుస్తున్నాయన్నారు. పురోగతి సాధించే దిశగా అధికారులు చిత్త శుద్ధితో, అవగాహన పెంచుకొని పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిపిఓ షాలేమ్ రాజు, ప్రణాళిక విభాగం నిపుణులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉభయ దేవాలయాల్లో కనుల పండుగగా దసరా శరన్నవరాత్రులు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకం క్షేత్రంలో స్వయంభుగా వెలసిన శ్రీమద్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారు శ్రీ త్రిపురాంబసమేత త్రిపురాంతకేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు ఉభయ దేవాలయాల్లో సాంప్రదాయ పద్ధతిలో వేద పండితులచే మంత్రోచ్చారణలతో మేళ తాళాలతో గణపతి పూజతో ప్రారంభమై రాత్రి గ్రామోత్సవం జరిగే వరకు జరగాల్సిన కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శ్రీ త్రిపురాంబ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి ఆలయాన్ని రాతి శిలా శ్రీ చక్రంపై నిర్మించిన ప్రపంచంలోనే ఏకైక శివాలయం త్రిపురాంతక క్షేత్రం. ఇలాంటి ఉభయ దేవాలయాల్లో కూడా శరన్నవరాత్రి మహోత్సవాలు దేవస్థానం మరియుపాలకమండలి వారు వైభవంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే శ్రీమద్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయంలో చండీ హోమాన్ని కూడా భక్తులు ఏర్పాటు చేసుకొని ఈ హోమాలు నిర్వహిస్తున్నారు. శరన్నవరాత్ర మహోత్సవంలో చండీ హోమం చేస్తే హోమం నిర్వహించిన భక్తులకు కోరిన కోరికలు నెరవేరి ఆనంద ఉత్సాహాలతో ఉంటారని ప్రతీతి ఈ క్రమంలోనే హోమాలు నిర్వహిస్తున్నారు. కాగా ఈ దసరా సందర్భంగా అమ్మవారి శ్రీ చక్ర పీఠంవద్ద ప్రత్యేక కుంకుమార్చన లుకూడా జరుగుతున్నాయి అందుకోసం భక్తులు ముందుగా వచ్చి ఈ కుంకుమార్చన కార్యక్రమాలు చేసుకుని అమ్మవారిని దర్శించుకుం టున్నారు. ఈ క్రమంలోనే మహిళల ంతా వచ్చి అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి పసుపు కుంకాలతో గాజులు పూలతో ప్రత్యేక పూజ లు నిర్వహిస్తుంటారు. ఈ కార్యక్రమాలు తొమ్మిది రోజులు పాటు వైభవంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని కార్యనిర్వహణాధికారి అనిల్ కుమార్ తెలిపారు.

# లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి: ఎస్పీ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: అధిక వర్షపాతంతో కృష్ణా నదికి వరద ప్రవాహం పెరగటం కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నదని బాపట్ల సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ బి మహేశ్వర్ అన్నారు.బుధవారం భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఎస్పీ ఉమామహేశ్వర్ స్థానిక విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోయిన సంవత్సరం అధిక వర్షపాతం వలన కృష్ణ కరకట్ట వెంబడి గల లోతట్టు ప్రాం తాలైన కొల్లూరు, భట్టిప్రోలు,రేపల్లె మండలాలకు సంబంధించి వరద ముంపు ఏర్పడిందన్నారు. దీని కారణంగా ప్రస్తుతం రాబోవు 26,27 తేదీలలో అధిక వర్షపాతం సంభవించే అనుమానం ఉన్న సందర్భంగా కృష్ణానది నీటిమట్టాలు పెరుగుతాయని,పైనుండి వచ్చే వరద వలన ముంపును ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ఇప్పటికే రెవెన్యూ ఇరిగేషన్ ఆర్ అండ్ బి డిపార్ట్మెంటులతో మండల లెవెల్ టీంలు వేసి ఎప్పటికప్పుడు సమాచార మును పోలీస్స్టేషన్లో గల కంట్రోల్ రూమ్ కు తెలి యపరచాలన్నారు. ఎక్కడైనా వరదనీటి వలన గాని,వర్షపు నీటి వలన గాని రాకపోకలకు అంతరాయం ఏర్పడితే తక్షణమే రాకపోకలకు తాత్కాలిక మార్గాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఎటువంటి పరిస్థితులైన ఎదుర్కొనేందుకు తమ పోలీసుసిబ్బంది ఇతర డిపార్ట్మెంట్ లతో అనుసంధానంగా ఉంటారని ఆయన తెలిపారు. 216 జాతీయ రహదారిపై ఎక్కువగా ప్రమాదాలు సంభవిస్తున్న కారణంగా మీరు తీసుకోవాల్సిన చర్యలను వివరించాలని విలేకరులు కోరగా హైవేపై ప్రమాదాలు గతంలో కంటే ఇప్పుడు పెరిగినట్లు తెలియ వచ్చిందని ఆయన అన్నారు. ప్రమాదాలు జరగకుండా స్పెషల్ డ్రైవ్ చేయనున్నట్లు,అతివేగాన్ని కంట్రోల్ చేసే విధంగా చెక్పోస్టులు ఏర్పాటు చేస్తామని తెలిపారు .డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ప్రయాణించే వాహన చోదకులను,ఎక్కువ లోడుతో ప్రయాణించే వాహనాలను కట్టుదిట్టం చేస్తాం ఈ సమావేశంలో డిఎస్పి శ్రీనివాసరావు,వేమూరు సిఐ పసుపులేటి వీరాంజనేయులు,ఎయస్ బిసిఐజి నారాయణలు పాల్గొన్నారు.

## గాయత్రీ దేవి అలంకరణలో అనఘా లక్ష్మీ అమ్మ



అద్దంకి, మేజర్‌న్యూస్: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని ధన్వంతరి దత్తపాదుకా క్షేత్రంలో అనఘా లక్ష్మీ అమ్మవారిని గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. పుష్పాలతో పూజ జరిగింది. లలితా సహస్రనామం, దేవి ఖడ్గమాలా స్తుత్రం, త్రిశతి పారాయణ ముత్తైదవులచే సామూహిక కుంకుమార్చన ఘనంగా జరిపించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు నాగసూరి హనుమత్ ప్రసాద్ పర్యవేక్షించారు. పూజా కార్యక్రమాల అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది.


## ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం పాలకమండలి నియామకం

అద్దంకి మేజర్‌న్యూస్: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం పాలకమండలిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ప్రభుత్వ ఎక్స్అఫీషియో కార్యదర్శి డాక్టర్ ఎం.హరిజవహర్ లాల్ ద్వారా బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. పాలకమండలి సభ్యులుగా చుండూరి మురళీసుధాకర్, ఆకుల కోటేశ్వరమ్మ, బత్తుల చంద్రశేఖర్, నూతి లక్ష్మీప్రసాద్, మద్దా సునీత, ఏల్చూరి వెంకట నారాయణమ్మ, ధూళిపాళ్ల వెంకటరత్నం, గొర్రెపాటి పద్మజ, అరబోలు నాగమ్మ, దేవరపల్లి సురేష్ బాబు, కోనంకి సుబ్బారావుతో కూడిన 11 మంది ట్రస్టీలను ప్రభుత్వం నియమించింది. వీరంతా కలిసి చైర్మన్‌ను ఎంపిక చేస్తారు.

## గరుత్మంతుడి వాహనంపై స్వామి గ్రామోత్సవం



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్నగంజాం గ్రామంలో దసరా సందర్భంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా సాగుతున్నాయి. బుధవారం స్వామి గరుత్మంతుడిపై వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. గరుడవాహన సేవకు ముందు స్థానిక భావనారాయణ స్వామి దేవాలయంలో ఉత్సవమూర్తులకు లక్ష్మీనరసింహాచార్యులు, వలివేటి రామానుజం ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక బావానారాయణస్వామి దేవాలయం నుంచి స్వామి వారి ఊరేగింపు మంగళవాయిద్యాల నడుమ గ్రామంలో ఘనంగా గ్రామత్సవం నిర్వహించారు. గరుడ వాహనంపై ఊరేగిన స్వామిని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు.




## జగన్మోహన్ రెడ్డిని కలిసిన వైసిపి నేతలు

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని బుధవారం తాడేపల్లి వైయస్ఆర్ కాం గ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చేజెర్ల నారా యణ రెడ్డి, మోదుగుల బసవపున్నారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ పరిస్థితులు గురించి అధినేత దృష్టికి వారు తీసుకెళ్లారు.



## ఎం.ఎస్ ఫ్యాషన్స్ ప్రారంభోత్సవంలో ఇమ్మడి కాశీనాథ్

మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణం సత్యనారాయణస్వామి గుడి వద్ద ఎం.ఎస్ ఫ్యాషన్స్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్‌మెంట్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, మాజీ మార్కాపురం మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ మల్లికార్జున, మార్కాపురం మార్కెట్ యార్డు చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, బీజేపీ నాయకులు పీవీ కృష్ణారావు, కనిగిరి వెంకటరమణ, నాలి కొండయ్య, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, ఉమ్మడి రవీంద్ర, ఫణీంద్ర పాల్గొన్నారు.



## కనకదుర్గమ్మకు పూజలు నిర్వహిస్తున్న దంపతులు


భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని సంకటి వారి వీధిలో కాపు సంఘం మహిళా సభ్యులచే ప్రత్యేక పందిరి ఏర్పాటు చేసి కనకదుర్గమ్మ అమ్మవారి ప్రతిమను ప్రతిష్టించారు.నవరాత్రుల మూడవ రోజు అయిన బుధవారం అమ్మవారి పూజలను మొలబంటి ప్రసాద్ దంపతులు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా కమిటీ సభ్యులు మాట్లాడుతూ నవరాత్రులు సందర్భంగా ప్రతినిత్యం అమ్మవారికి పూజలు నిర్వహిస్తామన్నారు. భక్తులచే భట్టిప్రోలు కార్తికేయ శర్మ పూజలను భక్తుల చేత జరిపించారు.ఈ కార్యక్రమాలను కమిటీ సభ్యులు యర్రంశెట్టి పద్మ,కూరేటి ధనలక్ష్మి,కూరేటి కోటేశ్వరమ్మ, జొన్నకూటి లక్ష్మి,య ర్రంశెట్టి వెంకాయమ్మ యర్రంశెట్టి వనజాక్షి, యర్రంశెట్టి శివ,యర్రంశెట్టి శ్యామసుందరి,పావనిలు పరిరక్షించగా జొన్నకూటి వెంకటేశ్వర్లు,య ర్రంశెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకలో ఎంపి మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని దక్షిణ బైపాస్ రోడ్డులోని ఎస్‌జివి ఎస్ కన్వెన్షన్ హాలులో బుధవారం జరిగిన కాకునూరు అంకిరెడ్డి కుమార్తె నిశ్చితార్థ వేడుకకు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి హాజరైయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. మాగుంట వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే కదిరి



కనిగిరి, మేజర్‌న్యూస్ :తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే ,విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కదిరి బాబురావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఉన్నారు.

## ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : జాతీయ సేవా పథకంలో భాగంగా నగరంలోని మంగమూరు రోడ్డులోని ఎస్ఎస్ఎన్‌లో డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్ఎస్-ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ వై. సత్యన్నారాయణరెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడారు. మహాత్మా గాంధీ శత /జయంతి ఉత్సవాల సందర్భంగా 1969 సెప్టెంబర్ 24న ఎన్ఎస్ఎస్ ఆవిర్భందని వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి టి.రాజేంద్రబాబు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్‌లో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి.రాజేంద్రబాబు, పి.నీలిమ, ఎస్‌కె నిరోషా, పి.రవితేజ, వైస్‌ప్రిన్సిపల్ టి.రాజశేఖర్‌రెడ్డి, అధ్యాపకులు ఆర్.జోసఫ్,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## "అక్షర ఆంధ్ర" కార్యక్రమంపై శిక్షణ తరగతులు

సంతమాగులూరు మేజర్‌న్యూస్: "అక్షర ఆంధ్ర" కార్యక్రమం ద్వారా వయోజనులకు విద్యను నేర్పించాలని ఎండిఓ జ్యోతిర్మయి తెలిపారు స్థానిక ఎన్ఆర్ఈజీఎస్ భవనంలో ఎఫ్ఏలకు టీఏలకు ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి డివిజనల్ పర్యవేక్షకులు శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ ఉపాధి కూలీలలో ఉన్న నిరక్షరాస్యులు అయిన వారికి ఈ పథకం ద్వారా చదువును నేర్పించే కార్యక్రమాన్ని చేపట్టాలని వయోజనులకు విద్యను అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏపీవో నాయక్ ఎఫ్ఏలుటిఏలు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: 25వ తేది గురువారం 33/11కె.వి., పి.నాయుడుపాలెం సబ్ స్టేషన్ వద్ద లైన్ వర్క్ జరుగును. కావున ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00గంటల వరకు సబ్ స్టేషన్ పరిదిలోని పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగును.కావున పి.నాయుడు పాలెం సబ్ స్టేషన్ పరిదిలో పి.నాయుడుపాలెం, పాటీమీద పాలెం, బండ్లమూడి మంచికలపాడు చీమలమర్రి వై.గుడిపాడు, టీ.గుడిపాడు గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగును. కావున వినియోగదారులు గమనించి సహకరించాలని చీమకుర్తి,విద్యుత్ శాఖ, డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. మోహన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థులు సామాజిక బాధ్యతను తప్పకుండా కలిగి ఉండాలి

## ఏ.కే.యూ ఉప కులపతి ప్రొఫెసర్ మూర్తి




ఒంగోలు, మేజర్‌న్యూస్ : సమాజ సేవలో భాగంగా విద్యార్థులు సామాజిక బాధ్యతను తప్పకుండా కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములై సమాజ సంక్షేమం కోసం పాటుపడాలని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి అన్నారు. ఎన్.ఎస్.ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ సమావేశపు హాలులో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎన్.ఎస్.ఎస్ విభాగం 1969 సెప్టెంబర్ 24వ తేదీన ఏర్పాటు అయిందని, ఇది కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నడిచే ఒక గొప్ప వాలంటరీ సంస్థ అని అన్నారు. మరొక విశిష్ట అతిథి, ఏ.కే.యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమాలలో భాగంగా పర్యావరణ పరిరక్షణ, యాంటి డ్రగ్స్, యాంటి ర్యాగింగ్ కార్యక్రమాలు చేపడుతూ సమాజ సేవలో భాగస్వాములు కావడం హర్షించదగిన విషయమని అన్నారు. ఏకేయూ ఎన్.ఎస్.ఎస్ సమన్వయ కర్త డాక్టర్ మండే. హర్ష ప్రీతం దేవ్ కుమార్‌ను అభినందించారు. ఏ.కే.యూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.నిర్మలామణి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు, ఏకేయూ ఎన్.ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్షప్రీతం దేవ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమాలు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను, ఆత్మ స్థైర్యాన్ని పెంపొందిస్తాయని, క్యాంపుల నిర్వహణ ద్వారా విద్యార్థులలో ఐకమత్యం పెంపొందడం తోబాటు జట్టు కృత్యాల నిర్వహణకు ఎంతగానో ఉపకరిస్తాయని అన్నారు.


## శ్రీ హరిహర క్షేత్రంలో ఘనంగా శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు



**మొదటి పేజీ తరువాయి**

మహిళలచే సామూహిక శ్రీ లలితా సహస్ర నామ స్తోత్రం, పారా యణం, నైవేద్యం, హారతి, తీర్థప్రసా దాల విని యోగం నిర్వహించారు. శ్రీదేవి శరన్నవ రాత్రి సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి శ్రీమతి లక్ష్మి పద్మావతి ఆద్వర్యంలో మహిళా భక్తులతో కలసి అమ్మవారికి ధాన్యాభిషేకం అంగ రంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు స్వయంగా తీసుకువచ్చిన ధాన్యంతో అమ్మవారికి అభిషేకాలు నిర్వహించడం విశేషంగా జరిగింది. గురు వారం అమ్మవారు శ్రీకాత్యాయనీదేవి అలంకారంతో భక్తులకు దర్శన భాగ్యంతో పాటుగా అమ్మవారికి కుంకుమ అభిషేకం నిర్వహిస్తామని శ్రీమతి లక్ష్మి పద్మావతి తెలిపారు. శిద్దా వెంకటేశ్వర్లు, శ్రీమతి వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అల్పాహారం ఏర్పాటుచేశారు. ఈ కార్య క్రమం లో శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సుధాకర్ దంప తులు, కొణిజేటి సువర్ణ,గాదంశెట్టీ లక్ష్మి,చలువాది మాధవి,కూరపాటి ధనలక్ష్మి, దాసువర్చల, ఏ.అరుణ,చీమకుర్తికి చెందిన మహిళా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## నిచ్చితార్థ వేడుకలో అన్నా



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఒంగోలులో దక్షిణ బైపాస్ రోడ్డులోని ఎస్.జి.వి.ఎస్ కన్వెన్షన్ హాలులో కిమ్స్ హాస్పిటల్ సీఈఓ కాకునూరు అంకిరెడ్డి కుమార్తె వివాహ నిశ్చితార్థ కార్యక్రమంలో గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు దోర్నాల - కేశినేనిపల్లి 132 కెవి విద్యుత్ లైన్లకు మరమ్మతులు

దోర్నాల, మేజర్‌న్యూస్ : దోర్నాల 132 కెవి విద్యుత్ లైన్‌ల మరమ్మత్తులు గురువారం చేపట్టనున్నట్లు ఏపి ట్రాన్స్ కో లైన్స్ కార్య నిర్వాహక ఇంజనీరు యం. రవి శంకర్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. యర్రగొండపాలెం, కేశినేనిపల్లికి వచ్చు 132 కెవి లైన్ల మరమ్మత్తులు ఈనెల 25వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ఈ లైన్లకు సంబంధించి లోడ్లు వేరే లైన్ల మీదకు మార్చుడం జరుగుతోంది. కాబట్టి వినియోగదారులకు ఎటువంటి అంతరాయం ఏర్పడదని స్పష్టం చేశారు. ఒక వేళ అత్యవసర పరిస్థితి ఏర్పడినచో వెంటనే విద్యుత్ పునరుద్ధరకు తగిన సిబ్బందిని ఏర్పాటు చేసి ఉన్నాము. అందుచేత వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఉద్యోగులకు బకాయిలను వెంటనే చెల్లించాలి: కిరణ్‌కుమార్‌రెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షుడు చిన్నప రెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. 'రండి టీతాగుతూ మాట్లాడుకుందాం' కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి వారి కార్యాలయంలో నిర్వహించారు. సమస్యలపై ఉద్యోగులు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్. సూర్యనారాయణ ఉద్యోగులుకు ఇవ్వబడిన వీడియో సందేశాన్ని ఉద్యోగులకు వినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్య దర్శి వరకుమార్, వేణుకబడిన తరగతుల శాఖ ఉద్యోగులు షర్మిల సంధ్యారాణి, అంకబాబు, ఆంజనేయులు, ప్రసాద్, రహమతుల్లాలతో పాటు ఒంగోలు పట్టణ అధ్యక్షులు మోటార్ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## బెల్లంకొండ ఫార్మసీ కాలేజీలో ఘనంగా స్వస్త నారి - స్వశక్తి పరివార్




పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని కంబాలపాడు గ్రామంలోని బెల్లంకొండ ఫార్మసీ కాలేజీలో బుధవారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలలో భాగంగా స్వస్త నారి - స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బెల్లంకొండ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థినీలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళల ఆరోగ్యం కోసం చేపడుతున్న ఆరోగ్య పథకాలు, మహిళా శక్తిని సశక్తం చేయడమే లక్ష్యంగా ఈ అభియాన్‌ను ప్రారంభించిన విషయం వివరించారు. మహిళల ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం, కుటుంబ ఆరోగ్యం, వైద్యపరీక్షల ప్రాముఖ్యత వంటి అంశాలపై ప్రసంగిస్తూ ప్రత్యేక అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా ఫార్మసీ విద్యార్థులు, విద్యార్థినీలు మరియు అధ్యాపకులు ఒక ప్రత్యేక వీడియో ద్వారా మోడీ ఉద్దేశాలు, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై సమాచారాన్ని పొందారు. అనంతరం విద్యార్థినీలు ఈకార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, ప్రోత్సహిస్తూ ర్యాలీ రూపంలో కంబాలపాడు గ్రామంలోకి వెళ్లి ప్రజల్లో అవగాహన కల్పించారు.ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు గ్రామ ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా కాలేజీ ఉపాధ్యాయులు, స్థానిక వైద్యులు, ఆరోగ్య సిబ్బంది కూడా పాల్గొని ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించారు. ఈ కార్యక్రమం విద్యార్థులు, అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నపూర్ణదేవి అలంకరణలో త్రిముఖదుర్గాదేవి




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: దేవీశరన్నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో మూడవరోజు బుధవారం త్రిముఖదుర్గాదేవిని అన్నపూర్ణాదేవి అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీత్రిముఖ దుర్గభర్గులేశ్వరస్వామి, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామి, ఇతర శివలిం గాలకు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీ కృష్ణారెడ్డి, నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుంద రరాజు ఆధ్వర్యంలో దేవస్థానం అర్చకులు పంచామృత అభిషేకం పూజలు నిర్వహించారు. అనంతరం పట్టువస్త్రాలు, పూలమాలలతో అలంకరణ చేసి పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు పాల్గొని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం ఆవరణలో ప్రత్యేకంగా అలంకరించిన మండపం నందు త్రిముఖ దుర్గాదేవిని కూరగాయలు, పూలమాలలతో అన్నపూర్ణాదేవిగా అలంకరణ చేసి వివిధ హెూమ పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు ఉభయదాతలు పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దసరా ఉత్సవాల సందర్భంగా దేవస్థానం ఇఓ వంశీకృష్ణారెడ్డి, నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుందరరాజు భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకుల బృందం, సిబ్బంది, భక్తులు, పర్యాటకులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుడు శ్రీనుకి ఘన సన్మానం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: శ్రీను మాస్టర్‌కు హిందీ ఉపాధ్యాయులు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. పెద్ద దోర్నాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్న దోర్నాల హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మండ్ల శ్రీనివాసులు సెప్టెంబర్ 5న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న విషయం తెలిసిందే. బుధవారం జిల్లా స్థాయిలో జాతీయ హిందీ భాషా దినోత్సవం వేడుకలు ఒంగోలులోని ప్రధానోపాధ్యాయులు అసోసియేషన్ భవనం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత శ్రీనివాసులుని జిల్లా హిందీ ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. శ్రీను మాస్టర్ మారుమూల ప్రాంతమైన దోర్నాల మండలంలో వారు పాఠశాల అభివృద్ధికి చేస్తున్న కృషి హిందీ ఉపాధ్యాయులకు గర్వకారణం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్‌టీవీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహబూబ్ ఖాన్, జిల్లా నాయకులు మొర్రి పిచ్చయ్య, సుభాని, శ్రీను, మజ్ను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## స్వస్థ్ నారి స్వస్యక్త్ పరివార్ అభియాన్

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కలుజువ్వల పాడు గ్రామంలో మెడికల్ క్యాంప్ జరిగింది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ అయిన ముండ్ల పాటి శిఖామణి ముఖ్యఅతిథిగా హాజరైనారు. తర్లుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ డి.హరీష్ ఆద్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించటం జరిగింది. డాక్టర్ మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రత, పరిస రాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకొ నవలసిన జాగ్రత్తల గురించి తెలియజేయటం జరిగింది. కమ్యునిటీ హెల్త్ ఆఫీసర్ మంత్రు నాయక్ మాట్లాడుతూ గ్రామంలో వైద్యసిబ్బంది వివిధ కార్యక్రమాలకు సర్వే నిర్వహించినప్పుడు గ్రామస్థులందరూ విధిగా యంఎల్‌హె చ్‌పిలకు, ఎఎన్‌యం, ఆశాలకు సహకరించవలెనని కోరడం జరిగింది. ఈ ప్రోగ్రాంలో భాగంగా ముందుగా ప్రతిజ్ఞ గ్రామస్థుల చేత చేయించి కార్యక్రమంను ప్రారంభించడం జరిగింది. ఈ క్యాంపులో క్యాన్సర్, కంటిజబ్బులు, దంతక్షయం, టిబి, లెప్రసీ, విషజ్వరాలు, థైరాయిడ్ మొదలైన వ్యాధులకు పరీక్షలు నిర్వహించి చికిత్సను అందించటం జరుగుతుంది. కార్యక్రమంలో హెచ్‌వి నాగేశ్వరమ్మ, హెచ్‌ఎస్ షేక్ కాలే షావలి, హెల్త్ అసిస్టెంట్ అబ్దుల్ కరీం, ఎఎన్‌యంలు, ఆశాలు, యంఎల్‌పిహెచ్‌లు, ఇతర వైద్యసిబ్బంది పాల్గొని జయప్రదం చేశారు.

## రాహుల్ గాంధి పోరాటానికి మద్దతుగా సంతకాల సేకరణ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని నటరాజ్ బజార్లో సంతకాల సేకరణ ఓట్లు దొంగ గద్దె దిగు రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతుగా సంతకాల సేకరణ గిద్దలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పగడాల రంగస్వామి గిద్దలూరు టౌన్ అధ్యక్షులు మునగనూరి సత్యనారాయణ సంతకాలు సేకరణ మొదలు పెట్టారు. ఓటర్ల జాబితా అవకతవ కలపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్త ఉద్యమం చేపట్టారు. రేహుల్ గాంధీ పోరాటానికి మద్దతుగా సంతకాల సేకరణ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి సంతకాలు చేసినవారు దామీరెడ్డి రంగ శేఖర్ రెడ్డి, ఉప్పాల పోలయ్య, పి కేశయ్య, జి.నాగ కాశయ్య, పి.ప్రవీణ్, ఎస్.కె బాషా, ఎస్ అబ్దుల్ సెన్ బాఫా, తదితర నాయకులు సంతకాలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పి.నాగేశ్వరావు, మండలఅధ్యక్షులు షేక్ జమాల్ సాబ్, శివ శివరామకృష్ణ, డి.నాగేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోగా కె.ధనలక్ష్మి బాధ్యతలు



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండల నూతన ఎంపీడీవోగా కె.ధనలక్ష్మి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎంపిడిఓ రాకను పీఆర్ ఏఈ డి.దాసు ఆధ్వర్యంలో సిబ్బంది స్వాగతిస్తూ పూల బోకేతో స్వాగతం పలికారు. ప్రస్తుతం ఇంచార్జి ఎంపిడిఓగా బాద్యతలు నిర్వహిస్తున్న విజయ స్థానంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజా పరిషత్తు పరిధిలో ఏపిఎస్‌యంఎఫ్‌సి కార్యాలయము నందు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కె.ధనలక్ష్మి పదోన్నతిపై మండల ఎపిడిఓగా బాధ్యతలు స్వీకరించారు. అయితే నూతన ఎంపిడిఓకి సత్వర సమస్యలైనా గ్రామాల్లోని నందు పారిశుద్ధ్య పనులు, కొందరు పంచాయతీ సిబ్బంది విధులలో అలసత్వం వహిస్తూ సమయానికి కార్యాలయాలకు వెళ్లాకుండా వారిని ఏలా అదుపులో పేడుతారో చూడాలి. నూతన ఎంపిడిఓ బాధ్యత స్వీకరణ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

## మూడవరోజుకు చేరిన సాయిబాబా ఉత్సవాలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ షిరిడి సాయి బాబా దేవాలయంలో బాబా వారి 107 వ ఆరాధన ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు బుధ వారం బాబా వారికి బస్మాభిషేకం నిర్వహించడం జరిగింది.అభిషేక కార్యక్ర మాల్లో పాల్గొన్న దంపతులు తూనుగుంట్ల ఈశ్వర్ హారిక,బొంత కృష్ణ తన్మయి, మాటూ రు లక్ష్మణరావు సీతారామలక్ష్మి,కోట తాండవ కృష్ణ నలినీకుమారి,ఆలపాటి సురేంద్ర ఉషా రాణి, మద్దుల వెంకటరమణ పద్మజ దంపతులు. కార్యక్రమాలన్నీ దేవస్థాన అధ్యక్షులు తమ్మన రమేష్ బాబు,ప్రధాన కార్యదర్శి మెంటా సాంబ శివరావు,కోశాధికారి బూరెల కిరణ్ కుమార్, చెన్నగిరి పాపారావు, పంచుపర్తి వెంకట పద్మావతి, దేవస్థాన కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



అద్దంకి, మేజర్‌న్యూస్: భారతీయ జనతాపార్టీ ఆధ్వ ర్యంలో స్వచ్ఛభారత్ మరియు స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమం బుధవారం చేపట్టారు. పట్టణంలోని గురకాయపా లెంలో అర్బన్ హెల్త్ సెంటర్‌లో మరియు స్థానిక శింగర కొండలో గల అయ్యప్పస్వామి దేవాస్థానం ఆవరణలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. అస్తవ్యస్తంగా ఉన్న చెత్తను, వ్యర్థాలను తొలగించి పరిశరాలను పరిశుభ్రం చేసి, బ్లిచిం గ్ చల్లించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి పరు చూరి శ్రీనివాసరావు, అద్దంకి అసెంబ్లి ఇంచార్జ జాగర్లమూ డి యలమందరావు, అద్దంకి పట్టణ అధ్యక్షులు షేక్ కాలేషాబాబు విరాట్, అద్దంకి రూరల్ అధ్యక్షులు ఈదా చిన శ్రీనివాసరెడ్డి, లక్ష్మీనరశింహ స్వామి దేవస్థాన డైరక్టర్ మంగమూరి సురేష్. గుర్నాధం వెంకటేశ్వర్లు, కొత్తమాసు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## యూరియా కొరత లేకుండా చూడాలి

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలో రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరతపై చీరాల వైఎస్ఆర్ రైతు విభాగ అధ్యక్షులు కావూరి రమణారెడ్డి రైతులతో కలసి వెళ్లి వ్యవసాయాధికారి కార్యాలయంలో అధికారులకు అర్జీ అందజేశారు. ఈ సందర్బంగా రమణారెడ్డి మాట్లాడుతూ రైతులతో చీరాల మండలం చీరాల నగర పంచాయతీలు, కొత్తపాలెం పంచాయతీలు వరి సాగు ప్రారంభమైనా ఇంతవరకు రైతు భరోసా కేంద్రాలలో యూరియా రైతులకు అందించలేదని చెప్పారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వ్యవసాయ అధికారులు తక్షణమే ఆయా గ్రామాలలో యూరియా అందించవలసిందిగా అందించాలన్నారు. లేకపోతే ఆందోళన కార్యక్రమం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.




## కెరియర్ గైడెన్స్‌పై అవగాహన

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు బి.ఏ.ఆర్, టి.ఏ.గవర్నమెంట్ జూనియర్ కాలేజ్‌లో కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాం రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూర్ సెంట్రల్ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ప్రొపెసర్ డాక్టర్ బి. వీరనారాయణ హాజరయ్యారు. ముఖ్య అతిథి మాట్లాడుతూ విద్యార్థులు సరైన రీతిలో ఎదిగి మంచి భవిష్యత్తులో పయనించాలని ఆకాంక్షించారు. వారు ఇంటర్మీడియట్ తరువాత ఏఏ కోర్సెస్ చదివి ఏ విధంగా తమ కెరీర్ కొనసాగించాలి అనే అంశాలపై వివరించారు. కార్యక్రమంలో కార్యదర్శి కోమటి ఆంజనేయులు, పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రవి కుమార్, రోటరీ సభ్యులు పాబోలు ఉదయభాస్కర్, తేళ్ల రమేష్ చంద్ర, పోలిశెట్టి చంద్రశేఖర రావు, కారుమూడి సుబ్బారెడ్డి, కోడూరి సుబ్రహ్మణ్యాచారి, కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం 20 మంది విద్యార్థులకు అసైన్మెంట్ వర్క్‌గా తమ ప్రాంతంలోని నిరక్షరాస్యులకు అక్షరాలు నేర్పించేటందుకు రోటరీ క్లబ్ తరపున మెటీరియల్ ఇచ్చి ప్రోత్సహించారు.




## విద్యార్థులుకు ఇన్సూరెన్స్ రంగంపై అవగాహన

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఒకేషనల్ విద్యలోనీ ఇంటర్న్షిప్‌లో భాగంగా 10వ తరగతి విద్యార్థులకు ఎల్‌ఐసి రంగం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టాటా ఏఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఎగ్జిక్యూటివ్ నేరెళ్ల కిషోర్ గుప్తా పాలసీల రకాలు టర్మ్ ప్లాన్స్‌ని ఇన్సూరెన్స్ ప్రాముఖ్యత గురించి తెలిపారు. ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సీనియర్ ఇన్సూరెన్స్ ఎగ్జిక్యూటివ్లో నేరెళ్ల కిషోర్ గుప్తా అన్నారు ఎల్‌ఐసి ఏజెంటు మారెళ్ళ నరసింహారావు విద్యార్థులకు తగిన సూచనలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు కూడా భవిష్యత్తులో ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఒకేషనల్ ట్రైన్ యరగోర్ల అంజిబాబు, డేవిడ్ పాల్గొన్నారు.

## ఆలయ ధర్మకర్త గుత్తి వరప్రసాద్‌కు సన్మానం




వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రావురిపేట శివారులో కొలువై ఉన్న శ్రీ కనక నాగవరపు అమ్మ దేవస్థానం నందు గుత్తి వరప్రసాదరావు ధర్మకర్త(టిడిపి నాయకులు)కు ఆలయ ఈవో పోతిని శ్రీనివాసరావు సాధర సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ వర ప్రసాదరావు ఆధ్వర్యంలో దేవస్థానం అభివృద్ధి పనులు మెరుగుపడాలని భక్తుల సౌకర్యార్థం సరియైన వసతులు కల్పించాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో నాసిక వెంకటేశ్వర్లు, ఆలయ వ్యాఖ్యాత బుద్ధి శ్రీనివాసు బాబు(మునసబు ), కల్లూరు ప్రవీణ్ పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ రాజాబాబును కలసిన ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్:జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుని సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్‌కుమార్ ప్రకాశం భవనంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని వివిధ అంశాలపై కలెక్టర్‌తో ఆయన చర్చించారు.

## సిఎం సహాయనిధి అందజేత



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలో మంగమూరు గ్రామంలో 9 మందికి మరియు మండలంలో పలు గ్రామాలలో 6 మందికి మొత్తం 15 మందికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజురైనా రూ.10,10000ల సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్‌కుమార్ అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బురి శ్రీనివాసరావు, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కంకణాల గోపి, మల్లవరపు రామకృష్ణ రెడ్డి, వలెటి తిరుపతి స్వామి, దావులూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం అండర్ - 18 ఆటగాళ్లకు క్విస్ కళాశాలలో కబడ్డీ శిబిరం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా అండర్ – 18 కబడ్డీ టీమ్ కి ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర స్థాయి పోటీలకు సన్నద్ధం అవుతున్న ఆటగాళ్లకు ఈ నెల 21 నుంచి 24వరకు ప్రత్యేక శిక్షణ అందించి సన్నద్ధం చేశారు. శారీరక దృఢత్వం, శిక్షణ, వ్యూహాత్మక అవగాహన, జట్టు సమన్వయం తదితర అంశాల్లో నాలుగు రోజుల పాటు శిక్షణ అందించారు. క్విస్ విద్యార్థులతో పాటు మరో 20 మంది ఆటగాళ్లకు శిక్షణ అందించారు. విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు సన్నద్ధం చేసేందుకు ప్రత్యేక శిక్షణ, మెళకువలు నేర్పించామని, ఆటగాళ్ల కోసం ప్రత్యేక వసతి, సౌకర్యాలను క్విస్ యాజమాన్యం అందించినట్లు ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కె. భాస్కర్ రావు అన్నారు. ఈసందర్భంగా క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ గాయత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎస్. రంగారావు, కార్యదర్శి వై. పూర్ణచంద్రరావు, కోశాధికారి డి.రమేశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సీనయ్య తదితరులు పాల్గొన్నారు. వినోద్, సుప్రజ, భవాని తదితరులు ఆటగాళ్లకు ప్రత్యేక శిక్షణ అందించారు.

## మక్కెనవారిపాలెంలో రేషన్ కార్డుల పంపిణీ

సంతమాగులూరు మేజర్‌న్యూస్ : మండలంలోని మక్కెన వారికి పాలెం లో స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం రెవెన్యూ అధికారులు ప్రారంభించారు. లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ ప్రారంభించినట్లు వీఆర్వో కాశిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మెడికల్ శ్రీను గోరంట్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.





## మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె వివాహ వేడుకలో సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, గొట్టిపాటి రవికుమార్

ప.గో జిల్లా/పాలకొల్లు: సీఎం చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి, నారా లోకేష్‌తో కలిసి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె వివాహ వేడుకకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌తో కలిసి జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులోని బ్రాడిపేట బైపాస్ రోడ్డు ప్రాంతంలో ఏర్పాటుచేసిన కల్యాణ వేదికకు వచ్చి నూతన వధూవరులు శ్రీజ, దుర్గా హరిహర సాయిపవన్‌కుమార్‌లను ఆశీర్వదించారు. వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతున్న నూతన దంపతులకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టాలి

### జలాశయాల్లోని నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రతి నీటిబొట్టు జిల్లా ప్రజలకు ఉపయోగపడేలా సరఫరా, నీటి వనరుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు స్పష్టం చేశారు. ఈ దిశగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని వారిని ఆదేశించారు. నీటి పారుదల, ప్రాజెక్టుల అధికారులతో బుధవారం ప్రకాశం భవనంలోని తన చాంబర్లో ఆయన ప్రత్యేకంగా సమీక్షించారు. జిల్లాలోని వివిధ తరహా జలాశయాలు, వాటి నిలువ సామర్థ్యం, ప్రస్తుతం నిల్వ ఉన్న నీళ్ల పరిమాణం, వాటి పరిధిలోని ఆయకట్టు వివరాలను ఇరిగేషన్ ఎస్.ఈ వరలక్ష్మి కలెక్టరుకు వివరించారు. జిల్లాలోని ప్రధానమైన వెలిగొండ, గుండ్లకమ్మ ప్రాజెక్టుల నిర్మాణ స్థితి



గతులు, నిర్వహణ తీరును ప్రాజెక్టుల ఎస్.ఈ అబూత్ అలీం తెలియజేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ జిల్లాలోని పరిస్థితుల దష్ట్యా నాగార్జున సాగర్ నీటిని, స్థానిక జలాశయాల్లోని నీటిని సమర్థంగా వినియోగించుకోవాల్సి ఉందన్నారు. జిల్లావ్యాప్తంగా వివిధ శాఖలకు సంబంధించిన సేవలను ప్రత్యక్షంగా పర్యవేక్షించేలా కలెక్టరేట్లో ప్రత్యేకంగా శాశ్వత ప్రాతిపదికన కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా నీటి వనరుల నిర్వహణను కూడా ఎప్పటికప్పుడు తెలుసుకునేలా 'ప్రకాశం జిల్లా వాటర్ మేనేజ్మెంట్ సిస్టం' పేరుతో ప్రత్యేకంగా ఒక యాప్‌ను తయారు చేసి ఈ కేంద్రానికి అనుసంధానం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నాగార్జునసాగర్ కాలువ ద్వారా దర్శి నుంచి పొదిలికి మంచి నీళ్ల సరఫరా చేసేలా పైపులైన్ల పనులు త్వరగా పూర్తిచేసేలా సంబంధిత కాంట్రాక్టర్‌తో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తాగు, సాగునీటి వనరుల నిర్వహణలో ఇరిగేషన్, ప్రాజెక్టులు, ఆర్డబ్ల్యూఎస్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ బాల శంకరరావు, ఇరిగేషన్, ప్రాజెక్టుల ఈ.ఈలు, డీ.ఈ.ఈలు, భూగర్భ నీటివనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ వందనం, ఏపీ.ఎస్.ఐ.డీ.సీ అధికారులు పాల్గొన్నారు.

## నగరంలో కాలువ పూడిక తీత పనులు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మున్సిపల్ అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలోని ఒంగోలు నగర కార్పోరేషన్‌తో పాటు అన్నీ మున్సిపాలిటీలలో ప్రజల త్రాగునీటి అవసరాలు తీర్చడంలో ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరెట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ అధికారులు, పబ్లిక్ హెల్త్, జిల్లా లోనీ అన్నీ మునిసిపాలిటీల కమీషనర్లతో సమావేశమై ఆయా శాఖల ద్వారా అమలు జరుగుచున్న కార్యక్రమాల అమలు తీరును, అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఒంగోలు నగర కార్పోరేషన్‌తో పాటు అన్నీ మున్సిపాలిటీలలో ప్రజల త్రాగునీటి అవసరాలు తీర్చడంలో భాగంగా చేపట్టిన పనుల పురోగతిపై ప్రత్యేకదృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేసేలా మున్సి పల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాల న్నారు. ముఖ్యంగా సాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్, డ్రై వేస్ట్ నిర్వహణపై మున్సిపల్ కమీషనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పట్టిష్టంగా అమలయ్యేలా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. స్వర్ణాంధ్ర 2047లో భాగంగా రానున్న సంవత్సరాల్లో ఒంగోలు పట్టణా భివృద్ధి సంస్థ ద్వారా 100 కోట్ల రూపాయల రెవెన్యూ జనరేట్ చేసేలా యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ అధి కారులకు సూచించారు. ఒంగోలు నగరాన్ని సంతోషకరమైన నగరంగా తీర్చిదిద్దేలా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, ఒంగోలు నగర కార్పోరేషన్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఒంగోలు మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, పబ్లిక్ హెల్త్ ఈఈ సంజయ్ కుమార్, అన్నీ మున్సిపాలిటీల కమీషనర్లు, ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సహ ఉద్యోగికి సమాచారశాఖ ఘన వీడ్కోలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సమాచారశాఖలో 38 ఏళ్ల 6 నెలలకుపైగా విధులు నిర్వహించి ఈ నెలాఖరుతో ఉద్యోగ విరమణ చేస్తున్న ఏ.సుబ్బమ్మను సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులు బుధవారం సన్మానించారు. టైపిస్టుగా, సీనియర్ అసిస్టెంట్‌గా నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో సుబ్బమ్మ సేవలు అందించారు. ఈ నేపథ్యంలో ఒంగోలులోని జిల్లా కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించి ఆమెతో కలిసి పనిచేసిన అనుభవాలను ఉద్యోగులు, సిబ్బంది గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా రీజినల్ జాయింట్ డైరెక్టర్ టి.కస్తూరిబాయి పాల్గొన్నారు. క్రమశిక్షణ, నిబద్ధతతో సుబ్బమ్మ పనిచేశారని ఆమె కొనియాడారు. డి.పి.ఆర్.ఓ రమేష్, డివిజనల్ పి.ఆర్.ఓ దుర్గాప్రసాద్, డీ.ఐ.పీ.ఆర్.ఓ, ఆర్.జే.డీ, ఆర్.ఐ.ఈ కార్యాలయాల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కృష్ణానది ప్రవాహాన్ని పరిశీలించిన ఎస్పీ ఉమామహేశ్వర్



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు, భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలో కృష్ణానది పరివాహక ప్రాంతంలోని వరద ముంపునకు గురవ్వడానికి అవకాశం ఉన్న లోతట్టు ప్రదేశాలను బుధవారం జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ స్వయంగా పరిశీలించారు. కొల్లూరు మండలంలోని అరవింద వారిది వద్ద కృష్ణానది ప్రవాహాన్ని, ధోనేపూడి, పోతార్లంక మధ్య నున్న చిన్నరేవు లోలెవల్ బ్రిడ్జి పై నుండి వరద నీటి ప్రవాహాన్ని అక్కడ పోలీస్ అధికారులు తీసుకున్న చర్యలను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. అక్కడ పరిస్థితుల గురించి పోలీస్ అధికారులను, స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈనెల 26, 27 తేదీలలో రాష్ట్రంలో అధిక వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. దానితోపాటు కృష్ణానది ప్రవాహ ఉధృతి కూడా పెరిగే అవకాశం అధికంగా ఉందన్నారు.వాటిని దృష్టిలో ఉంచుకొని పోలీస్ శాఖ పరంగా తగిన ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్థానిక ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించి వరద ఉధృతి పెరిగే సమయంలో ప్రభు త్వం సూచించిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె డిఎస్పి ఏ.శ్రీనివాసరావు, ఎస్బి సిఐ జి.నారాయణ, వేమూరు సిఐ వి.వి.ఆంజనేయులు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## మినుములో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

అద్దంకి, మేజర్‌న్యూస్: మినుము లో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. కలవకూరు, సింగరకొండపాలెం గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ మినుము లో రసం పీల్చు పురుగుల నివారణ కొరకు ఇమిడా క్లోప్రిడ్ మందును 1 ఎం ఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. మొక్కజొన్న లో కత్తెర పురుగు నివారణ చర్యలు తీసుకోవాలని నివారణ కొరకు ఇమామెక్టిన్ బెంజోఏట్ మందు ను 1 గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలన్నారు. నానో యూరియా వినియోగించాలని సూచించారు. కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు సీత, ప్రత్యూష, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతా వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు సమర్థంగా అమలు జరిపిస్తా: ఎంపీడీవో వరూధిని



అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్రప్రభుత్వం అమలుపరుస్తున్న పథకాలను సమర్థంగా అమలు జరిగేలా చర్యలు తీసుకుంటానని ఎంపీడీవో బి. వరూధిని అన్నారు. ఆమె అద్దంకి మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు జిల్లా పెదనందిపాడు డిప్యూటీ ఎంపీడీవో గా పని చేస్తున్న ఈమెకు పదోన్నతిపై అద్దంకి బదిలీ చేశారు. సుదీర్ఘకాలం ఈ శాఖలో పని చేసిన అనుభవం ఉన్న నేపథ్యంలో సమర్థవంతంగా పనిచేస్తా న్నారు. గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు జరుగుతున్నందున వాటిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. పలువురు సిబ్బంది ఆమెను అభినందించారు.



## వైసిపి సమావేశానికి హాజరైన కదిరి

కనిగిరి, మేజర్‌న్యూస్: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం విస్తృతస్థాయి సమావేశం జరిగింది. సమావేశంలో మాజీ శాసనసభ్యులు, విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబూరావు, గిద్దలూరు ఇంచార్జి మాజీ శాసనసభ్యులు కుందూరు నాగార్జున రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.ఆదెన్న, ఒంగోలు ఇంచార్జి చుండూరు రవి, కనిగిరి ఇంచార్జి డి.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కేవీ రమణారెడ్డి పాల్గొన్నారు.

## ఐలవరం జడ్‌పిహెచ్‌ఎస్ వృత్తి విద్య ఇంటర్న్‌షిప్



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వృత్తి విద్యా కోర్సుల ద్వారా విద్యార్థులు ఆధునిక సాంకేతికతలను నేర్చుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలను పొందగలరని జడ్.పి.హెచ్.ఎస్ ఐలవరం హెడ్మాస్టర్ ఎం.మోహనరావు,వొకేషనల్ ట్రైనర్ సిహెచ్. చిన నాంచారయ్య తెలిపారు.వృత్తి విద్య కోర్సులో భాగంగా 10 వ తరగతి విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చి, వివిధ ఎలక్ట్రికల్,ఎలక్ట్రానిక్స్ పరికరాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు సాంకేతిక జ్ఞానం పెంపొందించుకోవడంతో పాటు భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను సులభంగా పొందగలరని చెప్పారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మోహనరావు మాట్లాడు తూ, వృత్తి విద్య ద్వారా విద్యార్థులు ప్రాక్టికల్ జ్ఞానం,సృజనాత్మక ఆలోచనలతో పాటు సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని సూచించారు. వొకేషనల్ ట్రైనర్ సిహెచ్.చిన్న నాంచారయ్య మాట్లాడు తూ, విద్యార్థులు నేర్చుకుంటున్న నైపుణ్యాలు భవిష్యత్తులో వారికి ఉపయోగకరమని తెలిపారు.ఈ అవకాశం కల్పించిన సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్,బాపట్ల జి సి డి ఓ,బాపట్ల విసి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆరోగ్యవంతానికి పౌష్టికాహారం తీసుకోవాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండటానికి మంచి పోషకవిలువలు గల పౌష్టికాహార పదార్థాలు తీసుకోవాలని ప్రముఖ ప్రభుత్వ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ గద్దే ఏడుకొండలు అన్నారు. బుధవారం మండలంలోని అరివేముల గ్రామంలో కేంద్రప్రభుత్వం మహిళల ఆరోగ్య పరిరక్షణకు చేపట్టిన స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించి డాక్టర్ గద్దే ఏడుకొండలు, స్థానిక ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి పుండరీకాక్షరావు పలువురు మహిళలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆయుర్వేద మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏడుకొండలు మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యవంతంగా ఉండటానికి రక్తబలహీనత లేకుండా శక్తివంతమైన కూరగాయలు, ఆకుకూరలు, పాలు, పిండిపదార్థాలు, చిరుధాన్యాలు, కోడిగుడ్లు వంటి పదార్థాలు తీసుకోవాలని అప్పుడప్పుడు వైద్యపరీక్షలు చేయించుకుని అందుకు తగిన విధంగా ఆహారాన్ని తీసుకుని ఆరోగ్యవంతంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారులు డాక్టర్ గద్దే ఏడుకొండలు, డాక్టర్ పుండరీకాక్షరావు, గ్రామసర్పంచ్ రాధారుక్మిణమ్మ, సయ్యద్ పాచ్చాసాహెబ్, మంజూర్ అహ్మద్, దావూద్, కిషోర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## దిండి గ్రామంలో ఉచితంగా మొక్కలు పంపిణీ



నిజాంపట్నం, మేజర్ న్యూస్: మీ ఇంటి ఆవరణలో మొక్కలు నాటి మీ పరిస ప్రాంతాలను ఆహ్లాదకరంగా, పరిశుభ్రంగా ఉంచుకోవాలని దిండి మాజీ సర్పంచ్ మరియు శ్రీ అభయ ప్రసన్నాంజనేయ స్వామి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యేమి నేని వెంకటరమణరావు (బులిబాబు) తెలియజేశారు. ఈ మేరకు దిండి గ్రామంలో మంత్రి అనగాని యువసేన ఆధ్వర్యంలో టిడిపి నాయకుడు యేమినేని రమేష్ బాబు సహాయ సహకారాలతో తీసుకువచ్చిన 3 వేల జామా, ఉసురి మొక్కలను బుధవారం దిండి పంచాయతీ గ్రామాలలో గ్రామ ప్రజలకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కూడా శ్రీ అభయ ప్రసన్నాంజనేయ స్వామి శారిటాబుల్ ట్రస్టు ద్వారా దిండి గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. భరతమాత ముద్దుబిడ్డ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ భారతదేశ ప్రధాని కావటం ఆయన పరిపాలనలో ఎలాంటి మచ్చ లేకుండా మూడు పర్యాయాలు ప్రధానమంత్రి గా బాధ్యతలు చేపట్టి ప్రజలకు ఎనలేని సేవలందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యేమినేని రమేష్ బాబు, యేమినేనే నాగబాబు, వెంకట్రావు, నది నందీశ్వరరావు, కన్నేటి మునలయ్య, నర్రా సునీల్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గుంటూరు మధు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాపాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని నల్లారెడ్డిపల్లి అంగన్వాడీ కేంద్రము నందు 8వ రాష్ట్రీయ పోషణ మాసం- 2025 వేడుకలు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంపీ ఎస్.పార్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదటగా గ్రామములో తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ పోషణ మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గర్భవతులు, బాలింతలు, గురువాజిపేట సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలకు సమావేశం నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యతను గురించి అవగాహన కల్పించడం జరిగింది .సూపెర్వైజర్ పార్వతి మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గంటలోపే తల్లిపాలు ఇవ్వాలని, తల్లిపాలు శిశువుకు అవసరమైన పోషకాలను అందిస్తాయని, రోగనిరోధక శక్తిని పెంచి అంటువ్యాధుల నుండి రక్షిస్తాయని, బిడ్డ పెరుగుదలకు దోహద పడతాయని తెలిపారు. నవజాత శిశువులు, 2 సంవత్సరములు తక్కువ వయసున్న పిల్లలకు పెట్టే అనుబంధ ఆహారాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామంలోని గర్భవతులు, బాలింతలు, కిషోర్ బాలికలు, పిల్లలు పాల్గొన్నారు.



## స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మహిళల ఆరోగ్యం కోసమే స్వస్త నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని బాపట్ల డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మావతి అన్నారు. మండల కేంద్రం పిట్టలవానిపాలెం గ్రామంలో మంగళవారం పబ్లిక్ హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన శిబిరాన్ని ఎంపీడీవో శేఖర్, బాపట్ల డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మావతి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బోలగాని శ్రీనివాసరావు, శివరామరాజు ప్రారంభించారు. శిబిరంలో 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని వైద్యాధికారిణి తెలిపారు. వైద్యులు బి.సునీల్ కుమార్, బిజె సునీత, చిన్న గురువులు, పి.సందీప్, బాలసుధ, టీవీ కోటేశ్వరరావు, రామ్మోహన్రావు, కే.లిఖిత, దుహానా షరీఫ్, కిజియ గ్రేస్, ప్రమీల పాల్గొని ప్రజలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పిట్టలవానిపాలెం మండలం అధ్యక్షుడు అక్కల రామిరెడ్డి, మురళి నాగేంద్ర వర్మ, బాజీ రెడ్డి, శివకృష్ణ రెడ్డి, ఏడుకొండలు, రామకృష్ణ, బిజెపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మెగా డిఎస్సీ అభ్యర్థులతో సందడి వాతావరణం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మెగా డిఎస్సీ ఉద్యోగాల కోసం ఎంపికైన అభ్యర్థులకు రేపు అమరావతిలో సియం చంద్రబాబు నియామక పత్రాలు అందజేయనున్నారు. బుధవారం కర్నూలు, నంద్యాల జిల్లాల నుంచి భారీగా అభ్యర్థులు ప్రత్యేక బస్సుల్లో బయలుదేరారు. వారికి దోర్నాలలో విద్యాశాఖ అధికారులు భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. వేలాది మంది డిఎస్సీ అభ్యర్థులతో వారి తల్లిదండ్రులతో దోర్నాలలో సందడి వాతావరణం నెలకొంది. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఎస్ఐ వి.మహేష్ పర్యవేక్షించారు.

## అన్నపూర్ణ దేవి దివ్యదర్శనంలో పోలేరమ్మ తల్లి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వెలిసి ఉన్న పోలేరమ్మ తల్లి దేవి శరన్నవ రాత్రులలో మూడవరోజు సందర్భంగా పోలేరమ్మ తల్లిని అన్నపూర్ణ దేవి దివ్యదర్శనంలో అలంకరించినట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి వై.బైరాగి చౌదరి తెలిపారు. అమ్మవారి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో చేరుకున్నారు.

సూర్య నేటి దినపత్రిక www.suryaa.com



# ఎస్టీపి ప్లాంట్ నిర్మాణ స్థలాన్ని మార్చాలి: ప్రజాసంఘాలు



చీరాల, మేజర్‌న్యూస్: దళితవాసులు, ప్రముఖ విద్యాలయం సెయింట్ ఆన్స్ స్కూల్ విద్యార్థులు చదువుకుంటున్న పట్టణంలోని దండుబాట ప్రాంతంలో మురుగునీరు శుద్ధికరణ కేంద్రం (ఎస్‌టిపి ప్లాంట్ )ను ఏర్పాటు చేయటం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని తక్షణమే అధికారులు పునరాలోచించి ప్లాంటును ప్రజలకు అసౌకర్యం లేని చోట నిర్మాణం చేపట్టాలని సిపిఎం పార్టీ కార్యదర్శి ఎన్ బాబురావు అన్నారు. బుధవారం వామపక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దండుబాటలోనే ఎస్టిపి ప్లాంట్ నిర్మాణం జరుగుతున్న స్థలాన్ని నాయకులు పరిశీలించి తక్షణమే నిర్మాణ పనులు నిలుపుదల చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్టిపి ప్లాంట్ నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలో దళిత కాలనీవాసులు మరియమ్మ పేట,జాన్ పేట, మేరీ క్రిస్టియన్ పేట, రోశయ్య కాలనీ, ప్రాంతాల ప్రజలు నివాసం ఉంటున్నారని అంతేకాకుండా ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన ప్రముఖ విద్యాలయం సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అక్కడ చదువుకుంటున్నారని అన్నారు. ఇంతమంది నివాసం ఉంటున్న ప్రాంతంలో వారి ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా, రైతుల పంట పొలాలు పాడైపోయేలా ఏర్పాటు చేస్తున్న ఎస్టీపి ప్లాంట్ కట్టడాన్ని తక్షణమే ఆపేయాలని డిమాండ్ చేశారు. మురుగునీరు ఎగువ ప్రాంతం నుండి దిగువ ప్రాంతానికి తరలించేలా అనువుగా ఉన్న చోట ప్లాంట్ నిర్మాణం జరగాలని ప్రస్తుతం నిర్మిస్తున్న స్థలంలో మురుగునీరు దిగువ ప్రాంతం నుండి ఎగువ ప్రాంతానికి పంపించేలా ఉందని దీనిని సంబంధిత అధికారులు పునరాలోచన చేయాలి అన్నారు. దండుబాట ప్రాంతంలో ఎస్టిపి ప్లాంట్ నిర్మాణం జరిగితే కాంట్రాక్టర్ ప్రయోజనాల కోసమే ప్లాంట్ నిర్మాణం తప్ప ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని ప్లాంట్ ప్రయోజనాలు మాత్రం శూన్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు ఎల్.జయరాజు, సిపిఐ నాయకులు ఏ.బాబురావు ప్రజా సంఘాల నాయకులు శీలం రవి, ఊటుకూరు వెంకటేశ్వర్లు, శ్యామేలు, భగత్ సింగ్,కుమార్ పలువురు నాయకులు పాల్గొన్నారు.



## సిఐటియు మహాసభకు తరలి రావాలి: మణిలాల్

నిజాంపట్నం, మేజర్ న్యూస్: నిత్యం కార్మికుల సమస్యలపై పోరాటాలు నిర్వహించే సిఐటియు భవిష్యత్ కార్యాచరణ కోసం జరుగుతున్న మహాసభలో జిల్లా వ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి నిర్ణయాలు చేయడం జరుగుతుందని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్. మణిలాల్ తెలియజేశారు. ఈ మేరకు ఆయన బుధవారం మండలములోని కూచినపూడి, పుల్లమెరక, గ్రామాల పరిధిలోని ఆటో, ముఠా, అంగన్వాడి, ఆశ, ఐకెపి, వివో ఏ లను కలసి సెప్టెంబర్ 27 ,28, వ తేదీలలో రేపల్లెలో జరుగునున్న సిఐటియు జిల్లా మహాసభలలో 27వ తేదీ నిర్వహించు కార్మిక ప్రదర్శన బహిరంగ సభకు భారీ సంఖ్యలో తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రేపల్లె నాయకులు కే. రమేష్, నిజాంపట్నం మండల నాయకులు కే. శివశంకర్, పి. సురేష్, శకుంతల, మైత్ర ఉషా, తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెదపట్టపుపాలెం హైస్కూల్ నందు 2010-2011లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమావేశం ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన బుధవారం ఘనంగా జరిగింది. పూర్వ విద్యార్థులు వారి అనుభవాలను, జ్ఞాపకాలు పంచుకుంటూ నెమరు వేసుకుని ఒకరినొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారాలు అందిస్తామని పూర్వ విద్యార్థులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలకు బీరువాను బహూకరించారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ వాయల తిరుపతి రావు, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రవిప్రసాద్, బాలకోటయ్య, కృష్ణ, చిరంజీవి, ఏడుకొండలు, మురళి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి



జరుగుమల్లి, మేజర్ న్యూస్: ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని జిల్లా పంచాయతీరాజ్ అధికారి ఎం.వెంకటేశ్వరరావు వెల్లడించారు. బుధవారం మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీ కాని వారికి వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా శానిటేషన్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని అవసరాన్ని బట్టి మెడికల్ క్యాంపు కూడా ఏర్పాటు చేసుకోవాలని ఏఎన్ఎంలకు ఆదేశించారు. గ్రామంలో జరుగుతున్న స్వామిమిత్రా సర్వే టీంను త్వరగా ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేయాలన్నారు. సంబంధించి అరియల్ మొత్తం ఈనెల 30 తేదీ లోపు వసూలు చేసి గ్రామపంచాయతీకి జమ చేయాలని ఆదేశించారు. గ్రామంలో రక్షిత మంచినీటికి సంబంధించి డైరీ కోరినేషన్ చేయవలసిందిగా సచివాల ఇంజనీరింగ్ అసిస్టెంట్‌కు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి షేక్ షఫీ పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్సై మాధవరావు



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని వేములపాడు కంభం రోడ్డు నందు బుధవారం వాహనాలను ఎస్సై కె.మాధవరావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు హెల్మెట్ ధారణ లేకుండా వాహనాలు నడపడం వలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అన్నారు. ప్రస్తుతం ఆర్ అండ్ బి రోడ్డు డబల్ రోడ్డు చేస్తున్నందువల్ల డ్రైవర్లు గమనించి వాహనాలు నడపాలని తెలియజేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారిని పరిశీలించి ఈ చలానా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్ఎస్ వ్యవస్థాపక దినోత్సవం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వ్యవస్థాపక దినోత్సవం కార్యక్రమంను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు బి.నారాయణ భట్టు ఆజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సేవా భావం క్రమశిక్షణ సమాజంపై అవగాహన కల్పించేందుకు నేషనల్ సర్వీస్ స్కీమ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. విద్యార్థులు సమాజంలో ఉన్న వారిని చైతన్య పరచడంతో పాటు సమాజసేవ ను తన సేవగా భావించి దేశ భవిష్యత్తుకు పునాదులు వేయాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.రమాదేవి మాట్లాడుతూ ప్రతిఫలం ఆశించకుండా సేవా మార్గం పట్టే వారే ఎన్ఎస్ఎస్ లో వాలంటీర్‌గా చేరుతారని సమాజాభివృద్ధియే ధ్యేయంగా సేవలందిస్తున్న జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్)ను 1969 సెప్టెంబర్ 24న ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా గత సంవత్సరం వివిధ కార్యక్రమాలలో పాల్గొని ఉత్తమ వాలంటీర్‌గా గుర్తింపు పొందిన విద్యార్థులను పతకాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఐఆర్‌సియస్ టీమ్ మెంబర్స్, బాపట్ల ఈగిల్ టీం మెంబర్స్, డాక్టర్ కే రాజేంద్ర, వై.శృతి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్, రాజేంద్ర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

కనిగిరి, మేజర్‌న్యూస్: నీటి సమస్యలు ప్రజల జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతుందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. సమస్య పరిష్కారంలో భాగంగా బుధవారం కనిగిరి పట్టణంలోని బీసీ కాలనీలో ఆయన పర్యటించి ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకోగా ముఖ్యంగా నీటి కొరత వంటి సమస్యలుతో ప్రజలము నిరంతర ఇబ్బందులకు గురి చేస్తుందని తెలుపగా ఆయన వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం ఏర్పాటు చేయునన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ బోర్లలో నీరు అడుగంటి పోవడంతో తీవ్ర నీటి సమస్య నెలకొంది. దీంతో ప్రజలు గుక్కెడు నీరు దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీటి సమస్య శాశ్వత పరిష్కారం చేసి పట్టణ ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

## వైసిపి నాయకులకు ప్రజలు గుర్తుకు రాలేదేమో: బిజెపి




మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని దోర్నాల బస్టాండ్ సెంటర్లో గల భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు బిజెపి నియోజకవర్గ నాయకులు పివి కృష్ణారావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే అన్న రాంబాబు నిర్వహించిన విలేకరుల సమావేశంలో అధికారులు చేసిన తప్పిదాలను కూటమి ప్రభుత్వమే చేసిందని మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మెడికల్ కళాశాలను మీ పాలన సమయంలో పూర్తిచేసి యువతకు అందిస్తే ఏ ప్రభుత్వమైనా అప్పట్లో అడ్డుపడిందా అని అన్నారు. అమరావతి టు అనంతపురం ఎక్స్‌ప్రెస్ హైవేను అడ్డుకున్నది మీరు కాద అని ప్రశ్నించారు. వెలుగొండ ప్రాజెక్ట్ పనులను పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేసిన ఘనత వైసీపీ ది కాద అని ఎద్దేవ చేశారు. ఇసుక మట్టి రేషన్ బియ్యం మాఫియాపై మీ వద్ద ఆధారాలు ఉంటే సంబంధిత అధికారులను ప్రశ్నించాలని అన్నారు. ఈ ప్రెస్ మీట్ లో పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు, రూరల్ అధ్యక్షులు శేశిరెడ్డి, గురునాథం సుజాత తదితరులు ఉన్నారు.



## ఇది జాతీయ రహదారా... డంపింగ్ యార్డ్....?

- పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యానికి వీడని గ్రహణం
- వీడని చెత్త డంపింగ్ యార్డ్ కష్టాలు

పిట్టలనిపాలెం, మేజర్‌న్యూస్: మండల కేంద్రం మేజర్ పంచాయతీ చందోలు గ్రామంలో చెత్త నిల్వ అధికారులకు సంకటంగా మారింది. పదివేల మంది జనాభా కలిగిన మేజర్ పంచాయతీలో సరైన చెత్త డంపింగ్ యార్డ్ లేదు. నివాసాల మధ్య గ్రామస్తులు అభ్యంతరాలు తెలపడంతో ఏకంగా చెత్తను జాతీయ రహదారి పక్కకు తరలిస్తున్నారు. వ్యర్థాల కోసం వీధి కుక్కలు చెత్తను చిన్నాభిన్నం చేస్తూ వాహనాలకు అడ్డుగా వస్తుండడంతో ఇటీవల రెండు ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి ప్రమాదానికి గురైన సంఘటనలు చోటు చేసుకున్నాయి. పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదాలు జరుగుతున్నాయని దానికి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధి కారులు చెత్త డంపింగ్ స్థల సేకరణ చేపట్టి అక్కడికి మార్చాలని ప్రమాదాలు నివారించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## క్లాప్ మిత్రులకు రక్షణ కిట్లు పంపిణీ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: స్వచ్ఛతా హీ సేవ ఉత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని చెరువు జమ్ముల పాలెం గ్రామంలో క్లాప్ మిత్రాలకు రక్షణ కిట్లను బాపట్ల డివిజనల్ డెవలప్మెంట్ అధికారి (డి.డి.ఓ) విజయలక్ష్మి, బాపట్ల ఎం.పి.డి.ఓ రామకృష్ణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డి.డి.ఓ. విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు పచ్చదనం, పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించేందుకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించిందని ప్రజలు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో వీటిని అమలు చేయడంలో ఉద్యోగులు క్రియాశీలకంగా వ్యవహరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ లక్ష్మి నారాయణ, పంచాయతీ కార్యదర్శి జున్ను మరియమ్మ పాల్గొన్నారు.